

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 6 | జూలై | 2025 | పేజీలు : 18




# పల్లె తల్లి... ప్రణమిల్లి

ఆషాడం ఆధ్యాత్మిక వేడుకలకు
ఆలవాలమైన మాసం

పుట్టింటికి నవ వధువులు మెహింది వేడుకలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక



## ఆషాడం బోనాల వైభవం



హనుమకొండ , జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: ఆషాడం అనగానే గుర్తుకు వచ్చేది బోనాలు. ఈ మాసంలో పల్లె, పట్ట ణం బోనాల వేడుకలతో హోరెత్తి పోతుంది. వర్షాకాలం ప్రారంభం లో గ్రామ దేవతలకు బోనాలు సమర్పిం చడం అనవాయతీ. అంతేకాకుండా ఆషాడ మాసం శుభకార్యాలకు దూరంగా ఉంటూనే పుణ్య కార్యాలకు, ఆధ్యా త్మిక వేడుకలకు అలవాలమైన మాసం. తొలకరి వర్షాలతో ప్రకృతిని సౌందర్యవంతం చేస్తూ సంప్రదాయాలతో ఆధ్యాత్మి క వైభవాన్ని అందిస్తుంది. ఈ మాసంలో గోరింటాకు పెట్టుకో వడం ఆచారంగా మారింది. ఈ మాసం లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పల్లె, పట్టణం , బోనాల వేడుకలతో మిగతా 2లో..

## కుడా వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్

శుభాకాంక్షలు తెలిపిన కుడా అధికారులు సిబ్బంది




2 లో

## చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కాల్వల నిర్మాణ పనులు నిలిపివేయండి

మంత్రి శ్రీధర్ బాబును అభ్యర్థించిన రైతులు





2 లో

## నీలా అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

పదవ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు


సూర్య
19 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నేటీ దినపత్రిక సూర్య 18 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని
19 వ సంవత్సరంలోకి అడుగెడుతున్న శుభసందర్భంగా
మహబూబాబాద్ జిల్లా ప్రజలకు, పాఠకులకు, పత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
అభిషేక్, రాజీవ్




ఎట్టకేలకు ఉత్కంఠకు తెరదించిన
## మావోయిస్టులు

మావోయిస్టు నేత దామోదర్ లొంగుబాటు అసత్యమే

మంత్రి సీతక్క పై విడుదల చేసిన లేఖ కూడా బూటకమే

మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో సోషల్ మీడియాలో లేఖ

2 లో


సూర్య
19 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నేటీ దినపత్రిక సూర్య 18 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని
19 వ సంవత్సరంలోకి అడుగెడుతున్న శుభసందర్భంగా
మహబూబాబాద్ జిల్లా ప్రజలకు, పాఠకులకు, పత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు

## నీలా అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన
# శ్రీ భద్రకాళి అమ్మవారు



హనుమకొండ , జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంబరి నవరాత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం నాటికి పదవ రోజుకు చేరుకున్నాయి. జ్యోతిశ్శాస్త్రం ప్రకారం దశమీ తిథికి అధిదేవత యముడు. ఈ తిథికి దశ మహా విద్యలలోని కాళి క్రమాన్ని అనుసరించి నీలా అమ్మవారు అధిదేవత. ఈమె యముని యొక్క సంహార శక్తి. ఈమెను ఆరాధించిన వారిని మృత్యువు బాధించదు. ఈమె భక్తులు దీర్ఘమైన ఆయుష్మును కలిగియుంటారు. అనగా ఈతి బాధలు ఈమె భక్తుల దరిచేరవు. ఇహపర సౌఖ్యాలను ఈ నీలా అమ్మవారు ప్రసాదిస్తుంది. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి ఈ రోజుకు అధిదేవత నిత్యా భక్తులకు శాశ్వతమైన ఆనందాన్ని మాత ప్రసాదిస్తుంది. మాతను నిత్యా అని శాస్త్రాలు చెబుతున్నాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.

## ఎట్టకేలకు ఉత్కంఠకు తెరదించిన మావోయిస్టులు

ములుగు, సూర్యప్రతినిధి జూలై 5 (మేజర్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా గత కొంతకాలంగా నెలకొన్ని ఉత్కంఠకు శనివారం తెరపడింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే దామోదర్ అంచలంచెలుగా ఎదుగుతూ మావోయిస్టు పార్టీలో కీలక నేతగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో గత కొంతకాలంగా మావోయిస్టు అగ్రనేత దామోదర్ పోలీసులు ఎదుట లొంగిపోనున్నాడని విస్తృతంగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతూ వస్తుంది. ఇప్పటివరకు ఈ ప్రచారాన్ని అటు పోలీసులు కానీ ఇటు మావోయిస్టులు కానీ ధ్రువీకరించలేదు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. దామోదర్ కు జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ గ్రామాల్లో అభిమానులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. చత్తీస్గడ్, తెలంగాణ సరిహద్దు అటవీ గ్రామాల్లో మంచి పేరు సంపాదించుకున్న బడే దామోదర్ పోలీస్ ఎదుట లొంగిపోతాడని గత నెల రోజులుగా ప్రచారం జరుగుతుంది. దీంతోపాటు మంత్రి సీతక్క పై సైతం మావోయిస్టులు విడుదల చేసిన లేక తమకు సంబంధం లేదంటూ శనివారం మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేక విడుదలైంది. దీంతో గత కొంతకాలంగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి ఉత్కంఠకు తెరపడింది. శనివారం మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో విడుదల చేసిన లేఖలో తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీకి చెందిన దామోదర్ లొంగిపోతాడని వార్తల్లో ఏమాత్రం నిజం లేదని, అది బూటకపు ప్రచారం అని ఖండించారు. జూన్ 1 నుండి వివిధ పత్రికల్లో జరిగిన తప్పుడు ప్రచారాన్ని ఆయన ఈ సందర్భంగా కొట్టి పారేశారు ప్రజలను గందరగోళం పరిచేందుకే పోలీసులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. విప్లవ ప్రజలను గందరగోళం పరిచేందుకే మానసిక యుద్ధంలో భాగంగానే పోలీసులు ఈ ప్రచారాన్ని చేస్తున్నారని తెలిపారు. కొంతమంది పోలీసులు అమాయక ఆదివాసి ప్రజలను పోలీస్ స్టేషన్లకు పిలిపించి మావోయిస్టుల సమాచారం తెలిపాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ ప్రజలు గమనించాలని ఈ లేఖలో పేర్కొన్నారు.

## కుడా వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ, జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: కాక తీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్ శనివారం హన్మకొండ లోని కుడా కార్యాలయం లో పదవి బాధ్యతలు చేపట్టారు.బల్దియా కమిషనర్ గా కొనసాగుతున్న చాహత్ బాజ్ పాయ్ ను కుడా వైస్ చైర్మెన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తరుణం లో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా కుడా అధికారులు సిబ్బంది వైస్ చైర్మెన్ కు పుష్పగుచ్ఛాలు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పల్లె తల్లి .... ప్రణమిల్లి

మొదటి పేజీ తరువాయి..

హోరెత్తిపోతుంది. ముల్లోకాలు కాపాడే అమ్మ వారిని ఆరాధించడం బోనాల వెనుక సిసలైన నేపథ్యం. పోచమ్మ, పెద్దమ్మ, మైసమ్మ , ఎల్లమ్మ, దుర్గమ్మ తదితర దేవతలకు కొత్త కుండలో బోనం నివేదన చేసి పిల్లాపాపల్ని చల్లగా చూడాలంటూ కోరుకుంటారు. డప్పుచ ప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, మేళతాళాలతో మహిళలు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారలకు నైవేద్యయం సమర్పిస్తారు.

## ఆధ్యాత్మిక వేడుకలకు అలవాలమైన మాసం....

ఆషాడ మాసం ఆధ్యాత్మిక వేడుకలకు అలవాలమైన మాసం. ఇక ఆషాడం అనగానే గుర్తుకు వచ్చేది బోనాలు. వర్షాకాలం ప్రారంభంలో గ్రామ దేవత లకు బోనాలు సమర్పించడం ఆనవాయితి. ఆషాడం శూన్య మాసంగా పిలవబడినా పర్వదినాలు ప్రారంభమయ్యేదిఈ నెలలోనే. తొలి ఏకాదశి, గురు పౌర్ణమి, శాకంబరి నవరాత్ర మహోత్సవాలు, జగన్నాథ రథయాత్ర, వంటి పర్వదినాలతో ఆధ్యా త్మికంగా ప్రకాశిస్తుంది. గురు పౌర్ణమిన వేద వ్యాసుని ఆరాధించి గురువుల ఆశీస్సులు పొందుతారు. ఇక ఈ మాసంలో బోనాల పండుగ ఘనంగా జరుగుతుంది. ఆషాడ మాసంలో బోనాల పండుగ ఘనంగా జరుగుతుంది. మహిళలు గ్రామ దేవతలకు బోనాలు సమర్పిస్తారు. పసుపు, కుంకుమ , వేపాకులతో ఆలంకరించిన





కుండలలో బోనంతో ఊరిగింపు నిర్వహిస్తు అమ్మ వారలకు సమర్పిస్తారు. పిల్ల పాపలను చల్లగా చూడాలని, పాడి పశువులను కాపాడాలని దేవతలకు మొక్కులు చెల్లించుకుంటారు.

## మోహింది వేడుకలు...

ఆషాడం అనగానే గోరింటాకు పెట్టుకోవడం మహిళలకు ఆచారంగా మారింది. వర్షాకాలం వాతావరణం చల్లబడినా , శరీరంలో వేడి అలాగే ఉంటుంది. గోరింటాకు ఈ వేడిని తగ్గించి రక్త ప్రసరణ ను మెరుగుపరుస్తుందని పలువురు పేర్కొంటున్నారు. లేత గోరింటాకు ఆకులను రుబ్బి ఆర చేతలకు, పాదాలకు రాస్తే ఎరుపు రంగు చర్మంలో ఇంటి సౌందర్యాన్ని ఇనుమడిస్తుంది. ఈ ఆచారం చర్మ వాధ్యులను నుంచి రక్షణ కల్పిస్తుందని నమ్మకం. అంతేకాకుండా ఆషాడంలో కొత్తగా వివాహమైన యువతులను పుట్టింటికి పంపడం ఆచారం. ఈ మాసంలో గర్భం దాల్చితే వేసవిలో ప్రసవం జరుగుతుందని ఇది తల్లి బిడ్డల ఆరోగ్యానికి హానికరం. ఈ ఆచారం శాస్త్రీయ దృక్పథంతో రూపొందింది. అంతేకాకుండా కొత్తగా వివాహమైన యువతులు ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకుని శుభసూచకంగా భావిస్తారు.

# చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కాల్వాల నిర్మాణ పనులు నిలిపివేయండి

### మంత్రి శ్రీధర్ బాబును అభ్యర్థించిన రైతులు

మహాదేవపూర్ జులై 05 మేజర్ న్యూస్ సూర్య:చిన్న కాలేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా నిర్మాణ పనులు చేపట్టే కాల్వల నిర్మాణ పనులు నిలిపివేయాలని మహాదేవపూర్ గ్రామ రైతులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును అభ్యర్థించినట్లు రైతులు పేర్కొన్నారు .శనివారం మంథని నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును మహాదేవపూర్ గ్రామ రైతులు కలిసి కొత్తపేట, బ్రాహ్మణపల్లి, ఏడపల్లి, గ్రామాల శివారులోని పంట చేనులలో ఇరువైపులా, గుండా చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కు సంభందించిన కాల్వల నిర్మాణం పనులు నిలిపివేయాలని వేడుకున్నట్లు రైతులు తెలిపారు. చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో మంథని నియోజకవర్గంలో మహోజ్వలమైన ఘట్టం ఆవిష్కృతమైందని.ఈ ప్రాంత రైతులుగా మీరు చేసిన కృషిని,మీ కార్య దీక్షతను,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరును అభినందిస్తున్నామని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో నీటిపారుదల సౌకర్యం సరిగ్గా లేని వేల ఎకరాల పంట భూములకు సాగునీరు అందుబాటులో ఉండి వ్యవసాయ





రంగం లాభసాటిగా మారునుందని అన్నారు .మహాదేవపూర్ లో మేలురకమైన నల్లరేగడి నెలలకు తక్కువ లోతుల్లో భూగర్భ జలాలు లభించుట వలన ప్రతి ఎకరాకు బోరు బావుల ద్వారా డ్రిప్ పద్ధతిలో ఎరువుతో కలిపి నీరు అందించుట వలన వాణిజ్య వ్యవసాయం కొనసాగుతుందని ,మొదట్లో ఆంధ్ర వాళ్లు వర్జీనియా రకపు పొగాకు పంట పండించేవాళ్లు.నేడు మిరప పంట జీవనాధార వృత్తిగా కొనసాగుతూ గ్రామంలోని 90% ప్రజలకు ఉపాధి కల్పిస్తుందని.మిరప పంటలో దాదాపు 9నెలలు కూలీలకు పని కలిగి ఉపాధి లభిస్తుందని తెలిపారు .కోతల సమయంలో ఇరుగు పొరుగు గ్రామాల వారికే కాక పక్క రాష్ట్రాల నుండి కూలీ పనుల కోసం వచ్చి గోదావరి పొడవునా వలసలు ఏర్పాటు చేసుకుంటారని కాలువల వల్ల రైతు వ్యవసాయ కమతాలు చిన్నాభిన్నం అవ్వడమే కాకుండా,ఆధునిక వ్యవసాయం చేయడానికి,వాణిజ్య వ్యవసాయ చేయడానికి అనుకూలంగా ఉండవని మహాదేవపూర్, ఎడపల్లి, కొత్తపేట, బ్రాహ్మణపల్లి, శివారులలోని పంట చెన్ల గుండా కాలువల తవ్వకం నిలిపివేసి, వ్యవసాయాన్ని,రైతాంగాన్ని ప్రోత్సహించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరినట్లు రైతులు తెలిపారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

### సూపెరింటెండింగ్ ఇంజనీర్ విజేందర్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై.05, మేజర్ న్యూస్ (సూర్య): వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం ఎంతగానో దోహద పడుతుందని మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ పి. విజేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రియల్ టైం లో కచ్చితమైన సమాచారం పొందగలుగు తామని తద్వారా వేగవంతంగా చర్యలు చేపట్టవచ్చని,ఫీడర్ ల పర్యవేక్షణ, త్వరితగతిన ప్రతి స్పందించడం ద్వారా అంతరాయాలు గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. దీని వలన ప్రయోజనాలు : దీని వలన స్కాడా కంట్రోల్ రూమ్ నుండి నిర్వహించవచ్చునని, రియల్ టైం లో విద్యుత్ అంతరాయ సమాచారాన్ని ఫీల్ సిబ్బందికి తెలియపరచి అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించవచ్చని, ఓవర్ లోడ్ హెచ్చరికలు ఫీల్ సిబ్బందికి రియల్ టైం లో తెలియజేయవచ్చని విద్యుత్ వినియోగంవోల్టేజి లెవెల్స్ మొదలైన వివరాలు రియల్ టైం లో సేకరించవచ్చని అన్నారు. ఇందులో భాగంగా మొదట ఎన్పీడీసీఎల్ పరిధిలో 100 సబ్ స్టేషన్లు గుర్తించి పనులు జరుగుతున్నాయని అన్నారు. మిగతావి దశలవారీగాపూర్తి చేస్తామని తెలిపారు. కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని వేగవంతంగా విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

### -ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్



మహబూబాబాద్ రూరల్, జులై 5,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను సద్వినియోగం చేసుకోని అధిక దిగుబడులు సాధించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే, డా. భూక్య మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని సోమ్లా తండా గ్రామపంచాయతీలో ఎన్ ఎస్ ఎఫ్ ఎం క్రింద కంది, మి నుముల విత్తనాలు పంపిణి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అపరాల పంటలు కూడా సాగు చేయాలని వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని రైతులను కోరారు. మహబూబాబాద్ జిల్లా ఉద్యాన అధికారి జి మరియన్న, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తాసిల్దార్ రాజేశ్వరరావు, ఏవో తిరుపతి రెడ్డి జంగలిగొండ క్లస్టర్ షహనా బేగం,మల్యాల ఏఈఓ బాలాజీ ఉన్నారు

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



చిట్యాల, జులై 5 మేజర్ న్యూస్: మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల పోషాలు ఇటీవల మృతి చెందారు. మృతుడి కుమారుడు కంచర్ల రాంబాబు 10వ తరగతి 2006 విద్యా సంవత్సరానికి చెందిన మిత్రులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాంబాబు స్నేహితులందరూ కలిసి సేకరించిన రూ.23 వేల నగదును శనివారం మృతుని దశదిన కర్మ రోజు కుటుంబ సభ్యులకు అందజేసి ఆసరాగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చింతల మహేందర్, మురహరి భానుచందర్, ఉయ్యాల రమేష్, కల్వచర్ల రాము, చిలుముల రాజేష్, ఎండి సాజిత్, గుండ తిరుపతి, గోపగాని ప్రవీణ్, కమ్మగాని బాలకృష్ణ, రాయిని శ్రీకాంత్, కంచర్ల నాగరాజు, కోడెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్లకు వస్తే కేసులు పెట్టండి

**దళారులను హాస్టల్లోకి రానివ్వద్దు**

**విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలపడంలో**

**ఉపాధ్యాయుల బృందం విఫలం**

**విద్యార్థులకు నాణ్యతమైన భోజనాన్ని అందించండి**

**హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం**

**ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్**





హనుమకొండ సూర్య ప్రతినిధి, జులై 5 , మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ హాస్టల్స్ లలో చందాలకు గాని వసూళ్లకు గాని పాల్పడితే కేసులు నమోదు చేయండి అని ఎస్టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ అధికారులకు సూచించారు. మామూలు ఇవ్వడం వల్ల హాస్టల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువైందని ఘాటుగా విమర్శించారు. హాస్టల్లో హెడ్మాస్టరు, వార్డెన్లు తప్పు చేయొద్దని, మధ్య దళారులకు భయపడి వారికి మామూలు ఇవ్వకూడదని సూచించారు. శనివారము హనుమకొండ నగరంలోని జులైవాడలో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులైవాడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు సరిగా లేవని , 400 మంది ఇప్పటికి పైగా ఉండే విద్యార్థుల కొరకు కనిస సౌకర్యాలు కరువయ్యాయని వాపోయారు. పాఠశాల అంటే మంచి విద్యాబోధన, ప్రభుత్వ మెను ప్రకారము ఆహారం అందేలా చూడాలని, వసూళ్లకు పాల్పడే వారిని గుర్తించి వారిపై ఫిర్యాదులు చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు కేటాయించే నిధులలో వసూళ్లకు పాల్పడే బ్యాచులు ఉన్నన్ని రోజులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఉండదని పేర్కొన్నారు. అలాగని వార్డెన్ హెడ్మాస్టర్లు ప్రిన్సిపాల్ లు తప్పు చేస్తే విడిచి పెట్టే ప్రసక్తే లేదని అధికారులను హెచ్చరించారు. ప్రతి ఆదివారం నాడు పండగ వాతావరణం ను తలపించలా కల్చరల్ ప్రోగ్రామ్లు ఏర్పాటుతో హాస్టల్ వాతావరణ ఉండాలని, ప్రతిరోజు గుడ్డుతో పాటు, చికెన్, మటన్ పండ్లు అందించాలని, విద్యార్థినులకు హాస్టల్ కు వచ్చిన తర్వాత ఇల్లు గుర్తు రాకుండా ఉపాధ్యాయులు, వార్డెన్లు తల్లిదండ్రుల మాదిరిగా వారిని చూసుకోవాలని , వారి సొమ్మును దోచుకోవాలని చూస్తే ఎస్టీ కమిషన్ ఊరుకోదని హెచ్చరించారు. జులైవాడ హాస్టల్ ఎన్నో సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులకు బోధన అందించారని కానీ వారిని ఉన్నత స్థానంలో నిలపడంలో ఉపాధ్యాయుల బృందం విఫలమైందని అన్నారు. త్వరలోనే హాస్టల్ కు కావలసినటువంటి మౌలిక సదుపాయాలు ఏమైతే ఉన్నాయో .. తనకు పంపించాలని అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే దిశలో ఎస్టి కమిషన్ చొరవ తీసుకుంటుందన్నారు. హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్, ప్రొజెక్టర్లు, రెండు నెలల లోపు ఏర్పాటు చేస్తామన్నారు.

### విద్యార్థులతో ముఖాముఖి

విద్యార్థినులతో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు ముఖాముఖి నిర్వహించారు. ఒక్కో విద్యార్థిని హాస్టల్లో ఉన్న సమస్యలపై మాట్లాడాలని కోరగా హాస్టల్లో క్రీడస్థలం లేదని, వాటర్ ప్లాంట్ లేదని, క్లాసులు చెప్పేందుకు ప్రొజెక్టర్లు లేవని విద్యార్థులు కోరగా అన్ని ఏర్పాట్లు తానే దగ్గర ఉండే చేపిస్తానని అలాగే క్రీడల కోసం హాస్టల్ లో క్రీడా మైదానం ఏర్పాటు చేద్దామన్నారు. రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీలు ఉన్నత స్థాయిలో ఉండేలా మొదటినుండి ఇంగ్లీష్ ,హిందీ బాగా నేర్చుకోవాలని, తెలుగు మాట్లాడితే తెలంగాణలోనే ఉంటారని, హిందీ మాట్లాడితే ఇండియా అంతా తిరుగుతారని, ఇంగ్లీష్ మాట్లాడితే ఇతర దేశాల్లో సైతం వెళ్తుంటారని ఆయన పేర్కొన్నారు. చదువును ఇష్టపడి చదవాలని కష్టంతో చదివితే ఉన్నతశ్రేణిలో రాలేమని , విద్యార్థులు పోటీ తత్వంతో చదువులో పోటీ పడాలని , 10/10 మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని , ఎన్సిసి ,స్కౌట్స్, క్రీడలలో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయికి గిరిజన విద్యార్థులు ఎన్నిక కావలసిన అవసరం ఉందన్నారు. జులై వాడ ఆశ్రమ పాఠశాల నుండి క్రీడల లో తక్కువ శాతం విద్యార్థులు ఉంటున్నారని, కబడ్డీ , ఖో ఖో, ఆర్చరీ, విద్యలలో ప్రావీణ్యం పొందాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవో రమేష్ రాథోడ్, ఐటిడిఏ ఏపీఓ వసంత్ జాదవ్, హనుమకొండ డిటిడిఓ ప్రేమ కళ, వరంగల్ డిటిడిఓ సౌజన్య, హెడ్మాస్టర్ రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్, బిఆర్ ఎస్ నాయకులు మునావత్ నరసింహ నాయక్, స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్, మాజీ ఎంపిటిసి సోము, కేయూ విద్యార్థి సంఘం నాయకులు గుగులోతు రాజు నాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, గోర్ సేన జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణి కుమార్, జి బి ఎస్ ఎస్ ఎస్ కోశాధికారి, కార్యదర్శిగుగులో తిరుపతి, గుగులోతు వినేష్ విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

**డి వై ఎఫ్ ఐ ములుగు జిల్లా అధ్యక్షులు కలువల రవీందర్**

**అంబేద్కర్ సెంటర్ వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన**




ములుగు టౌన్, జులై 5, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని రాష్ట్ర సచివాలయం ను ముట్టడించించిన డి వై ఎఫ్ ఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం నిరసన తెలిపారు. అనంతరం డివైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే యువకులను అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరి కాదని అన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ రంగాలలో ఉన్నటువంటి ఖాళీలను జూన్ రెండు లోపు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి డిసెంబర్ 31 లోగా ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పి, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4000 ఇస్తామని చెప్పి ఇప్పుడు యువతకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి భవిష్యత్తులో యువత ఖచ్చితంగా బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చింతరాజు, మండల కమిటీ సభ్యులు కోడెపాక చంటి, బల్గూరి హరీష్, మందపల్లి భరత్, రాజు, కన్ని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారిక వాట్స్ అప్ చానల్ ను సబ్స్క్రైబ్ చేసుకోవాలి

**వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు**


**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 18004257109 ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు, సూర్యా ప్రతినిధి జులై 5 (మేజర్ న్యూస్): రానున్న రోజులలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, జిల్లా ప్రజలు, జిల్లా అధికారిక వాట్స్ అప్ చానల్ ను స్బ్స్క్రైబ్ చేసు కొని సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్. 18004257109 ల్యాండ్ లైన్ నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్యకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమం రద్దు



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఈనెల 7వ తేదీ ( సోమవారం) రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కాకతీయ విశ్వ విద్యాలయంలో సోమవారం నిర్వహించే స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యధావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# అవయవ దానం పై ప్రజల్లో అవగాహన పెరగాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెరగాలని మరొక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వడానికి జీవన్ దాన్ మహాదానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.శనివారం తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ శాఖ, టీ 9 ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని ఆబ్బూస్ ఫంక్షన్ హాల్ లో నేత్ర అవయవ శరీర దానం పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిధిగా పాల్గొని, అతిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అవయవ దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. సమాజానికి మంచి చేయాలనే ఆలోచన కలగాలని, అవయవ దానంతో మరికొందరి జీవితాలలో వెలుగు నింపవచ్చునని, దీనిపై ప్రజల్లో ఇంకా అవగాహన కలగాలని చెప్పారు. అవయవ దానం చేసిన వారు మహాత్ములని, చిరంజీవులుగా మిగిలిపోతారని సూచించారు. ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో వైద్య విద్యార్థులు మానవ శరీరం పై ఫిజియాలజీ, అనటమి పరీక్షలు ఆచారాత్మకంగా చేయుటకు మానవ మృత దేహాల అవసరం ఎంతో ఉందని, మానవ మృత దేహాలు దానం చేయడం వల్ల వీటిని వినియోగించి మంచి వైద్యులను తయారు చేయ వచ్చునని కలెక్టర్ తెలిపారు. మనిషి చనిపోతే ఇక తిరిగి రారు, ఇక లేరు అనుకుంటారని, కానీ ఒక బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుండి 8 మందికి కొత్త జీవితాన్ని ఇస్తుందన్నారు. వేల మంది రోగులు తమకు అవసరమైన అవయవాలు సరైన సమయంలో లభించక పోవడంతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రక్తదానం చేసే విధంగానే ప్రతి ఒక్కరూ అవయవదానానికి సైతం ముందుకు రావాలని కోరారు. జీతే జీతే రక్తదానం జాతే జాతే నేత్రదాన్, దేహ్ దాన్ చేయాలన్నారు. రోగిని బ్రతికించే వాళ్ళు డాక్టర్లు దేవతలైతే అవయవ దానం చేసిన వారు దైవదూతలన్నారు .అవయవ దానం పై అవగాహన కార్యక్రమాలను ఉధృతం చేయాలని కలెక్టర్ కోరారు. దాతలకు అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు, నిర్వాహకులు, అధికారులు వైద్య సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో



పాల్గొన్న డాక్టర్లు, మాట్లాడుతూ అవయవ దానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. తాము కూడా వైద్య విద్యార్థులుగా విద్యానభ్యసించిన సమయంలో మానవ మృతదేహాలపై ప్రాక్టికల్ గా పరీక్షలు నిర్వహించడం వల్ల ఈరోజు సమాజంలో రోగులకు పరిపూర్ణంగా శస్త్ర చికిత్సలు చేయగలుగుతున్నామన్నారు. నేటి వైద్య విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ గా శస్త్ర చికిత్సలు నేర్పడానికి మానవ పార్థివ దేహాలు ఎంతో అవసరమని అన్నారు. అవయవ దానం చేయుటకు అంగీకరించడం,బ్రెయిన్డెడ్ అయిన వారి శరీరాలను ముందుకు వచ్చి మెడికల్ కాలేజీలకు ఇవ్వడం మంచి పరిణామం అని, దీని ద్వారా గొప్ప డాక్టర్లను తీర్చిదిద్దడం తో పాటు దైవం కూడా అనుగ్రహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అవయవ దానం చేయుటకు అంగీకరించిన వారికి శాలువాలతో కలెక్టర్ సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావుకేఎంసీ, ఎంజీఎం నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి ,డాక్టర్ చిలుక మురళి, డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ కూరపాటి రమేష్, ప్రభుత్వ సూపర్డెంట్ డాక్టర్ భరత్ కుమార్, మైదం రాజు తహసీల్దార్ ఇక్బాల్, నిర్వాహకులు, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చేపట్టనున్న

# అభివృద్ధి పనులకు టెండర్లు పిలవాలి

**విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను**

**కేటాయించేందుకు ప్రతిపాదనలు తయారు చేయండి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పిలవాలని, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కేటాయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై విద్య శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం లో కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి, రెండో దశలో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి పురోగతి గురించిన వివ రాలను డీఈవో వాసంతి, ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరిం చారు. సమావేశంలో జిల్లా కలెక్టర్





స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోని తొమ్మిది కేజీబీవీ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను చేయడంపై వారం రోజుల్లో తెలియజేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన వివిధ సదుపాయాలను పాఠశాలలకు కేటాయించేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, కళాశాలలు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, తదితర అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పిలవాలన్నారు. సమావేశంలో ఈఈ నరేందర్ రెడ్డి, డిఈ రవీందర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా కార్యక్రమ ఏర్పాట్లు చేయాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### -డిప్యూటీ సీఎం,మంత్రుల పర్యటన ఏర్పాట్లపై

### సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జులై 5, మేజర్ న్యూస్ (సూర్య): డిప్యూటీ సీఎం,మంత్రుల సమావేశం లో ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా కార్యక్రమ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోరెవెన్యూ డివిజనల్ అధికారులతో కలిసి ఉప ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ,



మంగళవారంమహబూబాబాద్ మండలం సొమ్లతండా, కేసముద్రం మండలాలలో వివిధ అభివృద్ధి పనులశంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు వస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అందుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లను నిర్వహించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. అతిథులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారికేడ్లు నిర్మించాలని, సభా ప్రాంగణంలో



త్రాగునీరు సౌకర్యం, వైద్య శిబిరాలు, ఏర్పాటుచేసి, సానిటేషన్ చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, పార్కింగ్ ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని,సంబంధిత విభాగాలు జిల్లా యంత్రాంగం సమన్వయంతో కలిసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉప ముఖ్యమంత్రి పర్యటనను



విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, తొర్రూరు, మహబూబాబాద్, రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఈఈ లు విద్యాసాగర్, భీమ్లా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిపిఓ హరిప్రసాద్, అన్ని విభాగాల జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నగర శానిటేషన్ విధానాలు ఆదర్శంగా నిలవాలి



### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### అన్ని వార్డుల్లో కంపోస్టు యూనిట్ లు ఏర్పాటు చేయాలని ఆదేశం

### సానిటేషన్ మలేరియా విభాగ అధికారులతో సమీక్షా సమావేశం

వరంగల్ టౌన్, జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: నగరం లో అవలంబించే శానిటేషన్ విధానాలు ఇతర మున్సిపాలిటీ లకు ఆదర్శం గా నిలవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కమిషనర్ ఛాంబర్ లో సానిటేషన్ మలేరియా విభాగ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవం తం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సానిటేషన్ కు సంబంధించి 100 శాతం ప్రతి గృహం నుంచి చెత్త సేకరణ జరపడంతో పాటు తడి పొడి చెత్తను వేరుగా అందించేలా చూడాలని, ప్రతి వార్డులో కంపోస్టు యూనిట్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. వరంగల్ ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడానికి సమర్థవంతమైన శానిటేషన్ పద్ధతులను అవలంబించాలని పేర్కొన్నారు. జిడబ్ల్యూ ఎంసీ అవలంబించే సానిటేషన్ విధానాలు ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలవాలని , బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం నూతనంగా తీసుకొచ్చిన పద్ధతి కాదని గతంలో నుండే అమల్లో ఉందని, దానిని సమర్థంగా నిర్వహించి పారిశుద్ధ్య సిబ్బంది సక్రమంగా విధి నిర్వహణ చేసే విధంగా చూడాలని తెలిపారు. వారికి అవసరమైన పనిముట్ల తో పాటు గ్లవ్ జులు సమకూర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. పబ్లిక్ టాయిలెట్ నిర్వహణకు సంబంధించిన అప్లికేషన్(ఆప్) పనిచేయడం లేదని, రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, అట్టి ఆప్ ను వెంటనే సరి చేసి ప్రజా మరుగుదొడ్లను పనిచేసేలా చూస్తూ ఆప్ ను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని, పేమెంట్ చేసే, సర్టిఫికేషన్ చేసివి సక్రమం గా పని చేస్తున్నాయా లేదా అని పరిశీలించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'నమస్తే' కార్యక్రమం ప్రొఫైల్ ను పూర్తి చేసి అందుకు కావలసిన నైపుణ్యాలపై అవగాహన కలిగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. ప్లాస్టిక్, ఐఇసి కి సంబంధించి కార్పొరేషన్ సహకారం తో ప్రజలలో అవగాహన కలుగజేయాలని, ప్లాస్టిక్ ఎన్ఫోర్స్ మెంట్ బృందాలను బలోపేతం చేసి కమర్షియల్ ప్రాంతాలలో రెండు చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా ప్రోత్సహించాలని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ వసూళ్లకు సంబంధించి సూచించిన డిమాండ్ ను కచ్చితంగా వసూలు చేయాలని, డిలీషన్ షాపులు ఏమైనా ఉంటే క్రాస్ వెరిఫికేషన్ చేసుకున్న తర్వాతే తొలగించాలని అన్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్ వ్యవస్థను జవాన్ల అటెండెన్స్ ను స్ట్రీమ్ లైన్ చేయాల్సిన అవసరం ఉందని, జవాన్ లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించడం లేదనే సమాచారం ఉందని, అటెండెన్స్ తీసుకునే క్రమంలో పరిశీలించాలని, స్వచ్ఛ ఆటో లకు అటెండెన్స్ ఇచ్చే క్రమంలో 100 శాతం ప్రతి గృహం నుండి చెత్త సేకరణ జరిపారో లేదో పరిశీలించాలని అన్నారు. మలేరియా విభాగానికి సంబంధించి స్థానిక డివిజన్ కార్పొరేటర్ ల సమన్వయంతో వారిని భాగస్వామ్యం చేస్తూ ఫాగింగ్ తో పాటు నీరు నిలిచి ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయించడం వంటి కార్యక్రమాలను చేపడుతూ స్థానిక ప్రజల ను ఇందులో భాగస్వాములను చేస్తూ నిర్వహించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా చూడాలని ఏ ప్రాంతాల్లో డ్రైన్లు బ్లాక్ అవుతాయో గుర్తించి అలాంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు తొలగింపు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా రూపొందించిన అవగాహన స్టిక్కర్లను ఆయా గృహాలకు అతికించాలని కమిషనర్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా.రాజారెడ్డి, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు ఏం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, నరేందర్, ఐటీ మేనేజర్ రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్లు హెల్త్ ఇన్స్పెక్టర్లు హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు



# పన్నుల సేకరణతో సమకూర్తున్న ఆదాయం

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా జనగామ పట్టణములోని అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సముదాయాలను సర్వే నిర్వహించి పన్నుల వసూళ్లను చేపట్టినట్లు అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను 1768 ట్రేడ్ లైసెన్సు ఉన్నాయన్నారు. వాటి డిమాండ్ రూ.28.13 లక్షలు కాగా ఉన్న ప్రతీ ఒక్క షాపును సర్వే చేసి, ట్రేడ్ లైసెన్సు జారీ చేయటం జరిగిందన్నారు. అంతేకాక 2025-26 సంవత్సరంలో 2125 షాపుల అన్నింటికీ కొలతలు విధించి 150 షాపులకు రీబూమెజర్మెంట్స్ చేసి, ట్రేడ్ లైసెన్సు జారీ చేస్తూ కొత్తగా 357 లైసెన్సు జారీ చేయడం జరిగిందని వివరించారు. జనగామ పట్టణములో మొత్తం అసెస్మెంట్స్ 15,574 ఇందులో నివాస గృహాలు 12,841 ఉన్నాయని, నివాసేతర గృహాలు1088, మిక్స్డ్ గృహాలు 1645 లకు గాను రూ.567.64 లక్షల డిమాండ్ ఉందన్నారు. భువన్ సర్వేలో భాగంగా పట్టణములో 2730 గృహాలను రీ-అసెస్మెంట్ చేయగా, రూ.44.89 లక్షల డిమాండ్ పెంచడం జరిగినదని, క్రొత్తగా అసెస్మెంట్స్ చేయడం జరుగు చున్నదన్నారు. పట్టణములో శిథిలావస్థలో , కూలిపోయిన 65 గృహాలను గుర్తించి (అట్టి వాటికి రూ.28.43 లక్షలు),లను ఆన్లైన్ నుండి తొలగించామన్నారు. భవన నిర్మాణానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలను కోరారు.



## ప్రశ్నించే హక్కును హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### 7న ప్రజా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తాం

### రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి తాడ్వాయి మాజీ జెడ్పిటిసి



తాడ్వాయి జూలై 05మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ నాయకుల అరాచకాలు అవినీతి అక్రమాలు ప్రశ్నిస్తున్న గొంతులు అంచవేతలపై పత్రికా విలేకరులపై జరుగుతున్న దాడులు వ్యతిరేకిస్తూ ఈనెల 7న ప్రజా నిరసన కార్యక్రమం చేపడతామని తాడ్వాయి మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ నాయకుల వేధింపులకు నియోజకవర్గంలో ఇప్పటికే ముగ్గురు బలిదానం అయ్యారని, తిక్క దండాలు అవినీతి అక్రమాలు భూకబ్జాలు ప్రశ్నించిన వారిపై దాడులు ములుగు నియోజకవర్గంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని వార్తలు రాసిన పత్రిక విలేకరుల మీద భౌతిక దాడులు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి సీతక్క ములుగు జిల్లా ఎస్పీ చేత సిటీ పోలీస్ యాక్టివ్ అమలు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజాబద్ధంగా ములుగు జిల్లా ప్రజల స్వేచ్ఛ కోసం బిఆర్ఎస్ పార్టీ శాంతియుతంగా ప్రజా నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన అన్నారు.

## కాటారం బీసీ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్



కాటారం, జూలై 05, మేజర్ సూర్య న్యూస్: కాటారం బిసి హాస్టల్ లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని భూపాలపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ను ఆయన సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా స్మరణ మాట్లాడుతూ బీసీ హాస్టల్ ను ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేశారని, ఆ భవనంలో గదులు ఎటు సరిపోవడంలేదని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. అన్యాయంగా పిల్లల భవిష్యత్తుతో రాజకీయ నాయకులు వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. . హాస్టల్ కు కనీసం గ్రౌండ్ సౌకర్యం లేదని , హాస్టల్లో ఎదుట ఉన్న కొద్దిపాటి గ్రౌండ్లో కూడా బురదమయంతో ఉందని ఏ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాటారం సబ్ డివిజన్ లో విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేస్తున్న అధికారుల పనితీరు మారడం లేదని అన్నారు. కాటారం బిసి హాస్టల్ ను సౌకర్యాలను వెంటనే ఉన్నత అధికారులు పట్టించుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ అధ్యక్షులు శ్రావణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ నమోదు కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలి




### తహసిల్దార్ అబిద్ అలీ

చెన్నారావుపేట, జూలై 5 , మేజర్ న్యూస్ సూర్య : ఓటర్ల జాబితా సవరణలో భాగంగా రూపొందించిన జాబితాకు అనుగుణంగా వచ్చిన ప్రతి దరఖాస్తులు. పూర్తిచేయాలని. ఓటర్ జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరణ పూర్తి చేయాలని మండల తహసీల్దార్ అబిద్ అలీ సూచించారు. శనివారం మండల పరిధిలోని రైతు వేదికలో నర్సంపేట అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ శిక్షకులు పిన్నింటి బాలాజీ రావు, గూడూరు కిరణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన బిఎల్వోల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా మండలంలోని పెండింగ్ దరఖాస్తులు. రూపొందించిన ఓటర్ల జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందు కోసం బిఎల్ఓ లకు ఎలక్షన్ కమిషన్ మొబైల్ అప్లికేషన్ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. బి ఎల్ వో లు ఇంటింటికి తిరిగి ఓటర్ల వివరాలు ధ్రువీకరణ పూర్తి పూర్తి చేయాలన్నారు. ఓటర్ల జాబితా నుండి ఓటర్ల వివరాలను తొలగించిన నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా బి ఎల్ వో లు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలక్షన్లకు సంబంధించిన అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. ఢిల్లీలో ఎలక్షన్ కమిషన్ ద్వారా ప్రత్యేక శిక్షణ పొందిన రాజేష్



తన శిక్షణ అనుభవాలను పంచుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు పొందే విధంగా బిఎల్వోలు తమ విధులు నిర్వహించాలన్నారు.వీధి నిర్వహణలో బిఎల్వోలు అనుసరించాల్సిన మార్గదర్శకాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 5వ జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ




కాటారం(పలిమెల), జూలై 05, మేజర్ సూర్య న్యూస్: ఈనెల 13,14 తేదీలలో రేగొండ మండలంలోని ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో జరిగే సిపిఐ 5వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం కాటారం మండల కొత్తపల్లి గ్రామంలో, పలిమెల మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్, సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.కాటారం మండల అభివృద్ధి నీ పాలకులు పూర్తిగా విస్మరించడం జరిగిందని అన్నారు. పలిమెల మండల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలని కోరారు. పలిమెల మండలంలో పోడు చేసుకున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున చర్చ జరిపి తీర్మానాలు ప్రవేశపెట్టి ఆందోళన పోరాటాలు జరుగుతుందని పేర్కొన్నారు.
మహాసభలను మేధావులు, కార్మికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిట్యాల ప్రవీణ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల సేకరణలో వేగం పెంచాలి

**మేయర్ గుండు సుధారాణి**

**వచ్చే ఆగస్టు 15 నాటికి 50 శాతం సేకరణ లక్ష్యంగా**

**ప్రణాళిక బద్ధంగా సమష్టిగా కృషి చేయాలి**

**కమిషనర్ చాహత్ బాజ్పాయితో కలసి సర్కిళ్ల వారిగా**

**పన్నుల వసూళ్ల పురోగతిని అధికారులతో**

**సమీక్షించిన మేయర్**



వరంగల్ టౌన్, జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: పన్నుల సేకరణలో వేగం పెంచి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని మేయర్ గుండు సుధారాణి రెవెన్యూ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శనివారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయం మేయర్స్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో మేయర్, కమిషనర్ చాహాత్ బాజ్పాయితో కలసి సర్కిళ్ల వారిగా ఆస్తి, నల్లా పన్నుల సేకరణ, తదితర అంశాలపై ట్యాక్సేషన్, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.167 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 30.64 కోట్ల రూపాయలు వసూలు చేశారని తెలిపారు. మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్దంగా సమష్టిగా కృషి అన్నారు. ఆస్తి పన్నుతో పాటు వాటర్ టాక్స్ వసులుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వార్డ్ ఆఫీసర్లు, ఆర్ ఐ ల వారిగా రోజువారీ పన్నుల సేకరణ లక్ష్యాన్ని విధించడం జరిగిందని, వచ్చే ఆగష్టు 15 కల్లా 50 శాతం పురోగతి సాధించని పక్షంలో సంబంధిత సర్కిల్ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రెవిన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పన్ను సేకరించేలా ప్రతి రోజు రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మహా నగర పరిధిలో క్షేత్ర స్థాయిలో రెవిన్యూ సిబ్బంది మ్యుటేషన్ అయిన, కొత్త గృహాలను గుర్తించి అస్సెస్మెంట్, రివైజ్డ్ టాక్స్ వేయాలని, అనధారికంగా నిర్మించిన గృహాలకు వంద శాతం జరిమానా విధించాలని అన్నారు.నిర్లక్షాన్ని వీడి అంకితభావంతో నిర్దేశించిన పన్నుల లక్ష్యాన్ని సాధించాలని కమిషనర్ చాహాత్ బాజ్పాయి ఆదేశించారు. నల్ల పన్ను సేకరణ ఆశాజనకంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆస్తి పన్నుకు సమాంతరంగా నల్లా పన్ను కూడా వసూలు చేయాలని ఆదేశించారు. డబల్ నల్లాలు ఉన్న గృహాల వివరాలు సేకరించి ఆర్ ఐ ల వారిగా ఈ నెల 15లోగా సమర్పించాలని, సంబంధిత ఏఈ తో క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అధికారులు సమన్వయంతో రెసిడెన్స్ కు అనుమతి పొంది కమర్షియల్ గా వినియోగేంచే భవనాలను పరిశీలించి ఆస్తిపన్ను తో పాటు నల్లా పన్ను కమర్షియల్ గా రివైజ్డ్ చేసి బల్దియా ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి ,రవీందర్, ఈఈ రవి కుమార్, పన్నుల అధికారి రామకృష్ణ ఆర్ ఓ లు యూసఫోద్దీన్, శ్రీనివాస్, షహజాది బేగం, ఆర్ ఐ లు,బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

## భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ కమిటీ సమావేశం



జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి. సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిఐటియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఆకుల రాజు. నర్సింహులపేట జూలై 5 సూర్య మేజర్ న్యూస్. శనివారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భారత కమ్యూనిస్టు పార్టీ మార్సిస్ట్ ఉమ్మడి నర్సింహులపేట మండల కమిటీ సమావేశం బండి శ్రీనివాస అధ్యక్షతన జరిగింది. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిఐటియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఆకుల రాజు మాట్లాడుతూ జూలై 9న జరిగేటువంటి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక,కర్షక వ్యవసాయ కూలీలు అన్ని వర్గాల ప్రజలు సంఘటితమై ఈ సమ్మెను జయప్రదం చేయాలి. కార్మికుల చట్టాల్ని అమలు చేయాలని, ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి కోడులు రద్దు చేయాలని,భవిష్యత్తు లోకార్మికులకు రక్షణగా కార్మిక చట్టాలను అమలు చేస్తూ కనీస వేతన చట్టం 26,000గా ఇచ్చే విధంగా చూడాలని, కార్మికులకి పెన్షన్ సౌకర్యం 5000 రూపాయలు ఇచ్చేయాలి,రైతు పండించిన పంటకు ఎంఎస్పి గిట్టుబాటు ధర ఇవ్వాలి,ఉపాధి కూలీలకు 210 దినాలు కల్పించాలి,రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలి, ఈ ఉపాధి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి,నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి, ప్రభుత్వం ఇస్తా అన్నటువంటి ఆరోగ్యారెంటీలను అమలు చేయాలి, కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణను ఆఫ్ చేయాలి, ప్రభుత్వ రంగ సంస్థలను బలోత్వేతం చేస్తూ విద్య ఉపాధి రంగాలను కల్పిస్తూ ఉద్యోగులకు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేస్తూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించే విధంగా చూడాలని,ఈ సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ ఆశ, అమాలి, గ్రామపంచాయతీ సిఏలు, రైతులు, వ్యవసాయ కూలీలు, సబ్బండ ప్రజలు ఈ సార్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేస్తూ మండల కేంద్రాలలో దిగ్బంధం చేసేటట్టుగా అన్ని వర్గాల ప్రజలు సహకరించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్,కారపాటి వెంకన్న, మల్లయ్య,ఉస్మాన్,యాదగిరి,సర్వన్, సోమిరెడ్డి, వీరభద్రం,గుడిశాల వెంకన్న,కాగిత వీరయ్య, నాగరాజు, కందుకూరు సుధాకర్, జక్కుల లింగయ్య,శ్రీకాంత్,రామాచారి, యాకూబ్,తదితరులు పాల్గొన్నారు.

## జూలై 7న మాదిగల ఆత్మగౌరవ వర్గీకరణ సంబరాలు జరుపుకోవాలి




గీసుగొండ జూలై05 మేజర్ న్యూస్ (సూర్య) ఎంతోమంది అమరుల త్యాగాల ఫలమే నేటి వర్గీకరణకు అనుకూల తీర్పు అని ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర నాయకులు,ఎస్సీఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి మెంబర్ నమిండ్ల చిన్న స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా నాగులప్పలపాడు మండలం లోని ఈదుముడి అనే గ్రామములో 20 మంది దండోరా సభ్యులతో మొదలై వర్గీకరణ సాధించుకొని నేడు లక్షల మంది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నమిండ్ల చిన్నస్వామి మాట్లాడుతూ జులై 7న జరిగే మాదిగల ఆత్మగౌరవ వర్గీకరణ విజయోత్సవ సంబరాలు ప్రతి జిల్లా మండలం గ్రామాలలో జరుపుకోవాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర నాయకులు నమిండ్ల చిన్నస్వామి పిలుపునిచ్చారు.7'7' వ తేదీకి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన(7'7'1994) సంవత్సరాలు నేటికీ 31 సంవత్సరాలు పూర్తి చేసుకుని 32 వ వార్షికోత్సవం లోకి అడుగుపెట్టిన సందర్భంలో ఎన్నో విజయాలను సాధించుకున్నట్లు తెలిపారు.ఎస్సీ రిజర్వేషన్ల చట్టాలు,ఆర్డినెన్స్ జీవోలు సాధించుకున్నా మన్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి కవులు,కళాకారులు మేధావులు, దళిత సంఘాల నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ గీసుకొండ మండల అధ్యక్షులు కొమ్ముల ఏసేపు మాదిగ,పరకాల నియోజకవర్గం ఇన్చార్జి కోట బాబు మాదిగ, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్ముల కరుణాకర్ మాదిగ ,సారయ్య,సుభాష్,సదానందం,సాల్మన్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



రేగొండ,జులై 05, మేజర్ న్యూస్ (సూర్య) : రేగొండ మండలంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మండలంలో పైలట్ ప్రాజెక్ట్ గ్రామాలుగా ఎంచుకున్న రంగయ్యపల్లి, లింగాల గ్రామాల్లో వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. అనంతరం లబ్దిదారులకు నిర్మాణ ప్రక్రియను పూర్తి చేయడం గురించి వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు, లబ్ధిదారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట ఎంపీఓ రాం ప్రసాద్, ఆయా గ్రామాల కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్



జనగామ సూర్య జిల్లా ప్రతినిధి, జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం శనివారం జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. కార్యక్ర మంలో హుస్సేన్ తహసీల్దార్, సహాయ అధికారి కలెక్టర్ కార్యాలయం, అధికారి (సూపరింటెండెంట్) ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలను అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

పరకాల, జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా పరకాల లోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సి.హెచ్.సి)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి కేసుల గుర్తింపు, ఓపీ సేవలు, చికిత్సకు అందుబాటులో ఉన్న మందులు, ఎక్స్ రే పనితీరును గురించి సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, వైద్యులను కలెక్టర్ అడిగి తెలుసు



కున్నారు. ఓపి వివరాలు నమోదు చేసిన రికార్డుతో పాటు ఫార్మసీ ని తనిఖీ చేశారు. అదేవిధంగా గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఇతర విభాగాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల పై వైద్యులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానమిచ్చారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ ఎలా చేస్తున్నారని పరిశీలించినట్లు తెలిపారు. ఓపి పేషంట్ల నమోదు, ఆరోగ్య కేంద్రం నిర్వహణ, మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు చెప్పారు. ఆరోగ్య కేంద్రంలో చిన్నచిన్న లోపాలను సవరించుకోవాలని సూచించినట్లు



పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయని అన్నారు. వారం రోజుల్లో మరోసారి ఆరోగ్య కేంద్రం సందర్శనకు రానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పరకాలలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. నూతన ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హిమబిందు, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, ఆర్ఎంఓ డాక్టర్ బాలకృష్ణ, డిఈ రాజశేఖర్, ఏఈ నాగరాజు, వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



# పరిశుభ్రత, పారిశుధ్యం, పచ్చదనం విస్తృతంగా చేపట్టాలి

**ఫ్రై డే, డ్రై డే నిరంతరం నిర్వహణ ఉండాలి**

**సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**త్రాగు నీటి పర్యవేక్షణ చేపట్టాలి**

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**

జనగామ సూర్య ప్రతినిధి , జూలై 05, మేజర్ న్యూస్ సూర్య: పరిశుభ్రత ,పారిశుధ్యం, పచ్చదనం విస్తృతంగా చేపట్టాలని, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. శనివారంహైదరాబాదు నుండి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాలోని స్వచ్ఛదనం - పచ్చదనం పై చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. జనగామ జిల్లా నుండి డిపిఓ స్వరూప, డి ఆర్ డి ఓ వసంత, జిల్లా పరిషత్ సీఈవో మాధురీ షా లతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని శానిటేషన్ పనులు విస్తృతంగా చేప ట్టాలన్నారు.పిచ్చి మొక్కలు తొలగించాలని మురుగు కాలువలు శుభ్రపరచా






లని దోమల ను పారద్రోలేందుకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి జ్వరాలు సోకకుండా సిబ్బంది అందుబా టులో ఉండాలని అధికారులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటూ అపరిశుభ్రత ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. దోమ లార్వా పెరగకుండా ఉండేందుకు నీరు నిలవ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.పిచ్చి మొక్కలు తొలగిస్తూ మురుగు కాలువలను శుభ్ర పరుస్తూ మురికి నీటి కాలువలు, కుంటలలో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు.త్రాగునీటి సరఫరా పై ప్రతి నెల ఒకటవ తేదీ 11వ తేదీ 21వ తేదీలలో ట్యాంకులను క్లీనింగ్ చేయించి, క్లోరినేషన్ చేయించిన త్రాగు నీటిని సరఫరా చేస్తూ రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. జులై 10వ తేదీ లోగా నిర్దేశించిన ఫిట్టింగ్ లక్ష్యాలను సాధించాలన్నారు.అందుకు తగినట్లుగా వన మహోత్సవంలో మొక్కలు నాటేందుకు నర్సరీలో మొక్కలు సిద్ధం చేసి ఉంచు కోవాలన్నారు. ఇంటింటికి ఆరు మొక్కలు చొప్పున పంపిణీ చేపట్టేందుకు హోమ్ స్టీడ్ మొక్కలను సిద్ధం చేసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ డిప్యూటీ సీఈఓ సరిత, అదనపు డిఆర్డిఓ చంద్రశేఖర్, అటవీ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు


### చెంచుకాలనీ బాలికల గురుకులం పరిశీలన



వెంకటాపూర్(రామప్ప) జూలై 5 మేజర్ న్యూస్ సూర్య :విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన శనివారం మండలం లోని రామాంజపూర్ శివారులోని చెంచుకాలనీలో గల బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం పాఠశాల పరిసరాలను ఆయన కలియతిరిగి పరిశీలించారు. అదేవిదంగా మధ్యాహ్న సమయంలో గురుకుల పాఠశాల విద్యార్థులతో కలసిభోజనం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది తేలేత్తకుండా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. వర్షాకాలం లో పిల్లలకు ఎలాంటి సమస్యలు రాకుండా తాగిన జాగ్రత్త లు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులపట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని, అదేవిదంగా కలెక్టర్ ద్రుష్టి కి సైతం తీసుకెళ్లటం జరుగుతుందని అన్నారు. పౌష్టికాహారం తో పాటు స్వచ్ఛమైన తాగు నీటి ని అందించాలని కోరారు. విద్యార్థులు జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. తహసీల్దార్ వెంట ఆర్ ఐ విజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

### డిసిసి బ్యాంక్ ఆవరణలో మొక్కలను నాటిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



చిట్యాల, జులై 5 మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఇంటిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని డీసీసీ బ్యాంకు ఎదుట ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ జీవకోటికి స్వచ్ఛమైన గాలి, ఆక్సిజన్ అవసరమని, మండలంలోని కార్యాలయాలు, గ్రామాల్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వృక్షాలుగా ఎదిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. దీంతో ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా డైరెక్టర్ నర్సింగరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, బ్యాంకు మేనేజర్ శ్రీవాణి, సూపర్ వైజర్ నరేష్, త్రివేణి ,పద్మ , సీఈవో మెరుగు మొగిలి, జిల్లా, మండల నాయకులు గూట్ల తిరుపతి, ముకిరాల మధు వంశ్రీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకోమురు, బుర్ర శ్రీనివాస్, అల్లకొండ కుమార్, ముద్దన నాగరాజు, జాలిగపు భద్రయ్య, గంగాధరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం పత్రికలకే పరిమితమా




## రైతులకు ఇస్తారా.. ఇవ్వరా

గోవిందరావుపేట, జులై 4 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంట నష్టానికి ఇంతవరకు రైతులకు పరిహారం ఇవ్వకపోవడం అన్నదాత లపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి దుయ్యబట్టారు. గోవిందరావుపేట మండలం పసరలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో తుమ్మల వెంకటరెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాట్లాడుతూ ములుగు జిల్లాలో గత ఏప్రిల్ మే నెలలో కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 10000 ఇస్తామని నిధులు విడుదల చేసింది. ములుగు జిల్లాకు 2993 ఎకరాలకు ఐదు కోట్ల 72 లక్షలు మంజూరు అయి నెల రోజులు కావస్తున్న ఈ డబ్బులు ఇంతవరకు రైతులకు అందించలేదు. హడావుడిగా స్థానిక ఎన్నికల కోసం రైతు భరోసా వేసిన ప్రభుత్వం నెల రోజుల కిందనే ప్రభుత్వం నిధులు విడుదలైనట్లు పేర్కొని నష్టపరిహారం రైతులకు అందించలేదు. వెంటనే రైతుల ఖాతాలో జమ వేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పొదిళ్ల చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, కడారి నాగరాజు, గొంది రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేదల ఆరోగ్యం పట్ల

## ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే గండ్ర



చిట్యాల, జులై 5 మేజర్ న్యూస్: నిరుపేద ప్రజల ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన 66 మంది సీఎం ఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ. 19,46,500 చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ పేద ప్రజల వైద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాబోయే రోజులలో ప్రజల మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ వైద్యశాలలను పెద్ద ఎత్తున విస్తరణ చేసి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల వైద్యం కోసం పని చేస్తుందని, నిరుపేదలు అత్యవసర పరిస్థితిలో నిమ్స్ ఆసుపత్రి ద్వారా కొటేషన్ తీసుకువస్తే ఎల్ ఓ సి ద్వారా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపీడీవో జయశ్రీ , రెవెన్యూ ఇన్స్ పేక్టర్ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, రాష్ట్ర, జిల్లా నాయకులు గాదర్ల అశోక్ ముకిరాల మధు వంశీకృష్ణ, పులి తిరుపతిరెడ్డి, చిలుకల రాయకోమురు, కత్తి సంపత్, తోట గట్టయ్య, గడ్డం కొమురయ్య, నక్క భాస్కర్, సర్వ శరత్ కుమార్, మూడు మండలాల లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాట్రపల్లి సెయింట్ మేరీ పాఠశాలలో మాక్ పోలింగ్

రాయపర్తి,జులై 5(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరీ పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగిందనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శిబ్ పాల్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కెప్టెన్,వైస్ కెప్టెన్,సెక్రటరీ లుగా నిలబడ్డారు.మిగతా విద్యార్దులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కెప్టెన్ గా గిరుక రుత్విక,వైస్ కెప్టెన్ గా రహమాన్,సెక్రటరీ గా ముఖేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శిబ్ పాల్ మాట్లాడుతూ మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులకు ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో తెలుస్తుందని అన్నారు.మాక్ పోలింగ్ తో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన విద్యార్దులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,రమేష్ , రవీనారాజ్, సుధాకర్, సోమన్న, ప్రవీణ్,హరిబాబు,ప్రసాద్ దుర్గ ప్రసాద్,రమేష్ ,మోతీలాల్ ,సుధాకర్, సరిత, రజిత, సుజాత ,సరస్వతి, శైజల,ఆశ్విత, రవళి,సంధ్యారాణి,రిజ్వన తదితరులు పాల్గొన్నారు.



# బ్యాండ్ కళాకారులకు పెన్షన్ అందివ్వాలి



## డీజే నిషేధించాలి

## 16న జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

## జిల్లా బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు - ఎండి చాంద్ పాషా

## కరపత్రం,వాల్ పోస్టర్ ఆవిష్కరణ

గీసుగొండ జూలై 05 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలో బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం మండల అధ్యక్షులు దొడ్డేపల్లి బిక్షపతి అధ్యక్షతన మండల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి వరంగల్ జిల్లా బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఈనెల 16న సిటిజన్ ఫంక్షన్ హాల్ లస్కర్ బజార్ హనుమకొండ లో జరిగే రాష్ట్ర సదస్సు కు సంబంధించిన వాల్ పోస్టర్లు కరపత్రాలు ఆవిష్కరించారు.అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలోని బ్యాండ్ వాయిద్య కళాకారులు అందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. కళాకారులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని,డిజే ను పూర్తిగా నిషేధించాలన్నారు.పూర్తి సబ్సిడీపై బ్యాంకులో రెండు లక్షల వాయిద్య పరికరాలు మంజూరు చేయాలనీ,50 ఏళ్లు పైబడిన కళాకారులు అందరికీ పింఛన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.కళాకారులు అందరికీ హెల్త్ కార్డులు ఇచ్చి ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలన్నారు.కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బిక్షపతి జిల్లా ఉపాధ్యక్షుడు మడిపెద్ది వెంకన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి పోడేటి టైలర్ రాజు, మద్దికుంట్ల యాదగిరి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెండి బాబు,ఎండి సాహెబ్ హుస్సేన్ ఎండి అక్బర్ ఎండి అబ్బాస్ ఎండి ముర్తేజా,చాపర్తి కుమారస్వామి, కొమ్మ సదానందం,ఎండి మహబూబ్ పాషా,ఎండి యాకూబ్ పాషా,ఎండి జైహిర్,ఎండి అంకూస్ కొమురయ్య ఎండి అజారుద్దీన్ పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో విస్తృతంగా ఎంఆర్‌పిఎస్ కమిటీల నిర్మాణం



ములుగు రూరల్ జులై 5, (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లాలో ఆయా మండలాలు, గ్రామాలలో ఎం ఆర్ పి ఎస్ కమిటీ ల నిర్మాణం విస్తృతంగా జరుగుతోంది. ఎంఆర్పిఎస్ స్థాపించి 30 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఎస్సీ వర్గీకరణ సాధించుకున్న సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ ఆధ్వర్యంలో ఎం ఆర్ పి ఎస్ కమిటీ ల నిర్మాణం, జెండా గద్దె లు కడుతూ ఎం ఆర్ పి ఎస్ జెండా పండగకు సిద్ధం అవుతున్నారు. ములుగు జిల్లాకు ఇన్చార్జి లు ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ నుండి చాతాళ్ళ రమేష్ మాదిగ, తడుగుల విజయ్ మాదిగ హాజరు కాగా ములుగు జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ నేతృత్వంలో గ్రామ కమిటీల నిర్మాణం పూర్తి స్థాయిలో చేపడుతున్నారు. జులై 7వ తేదిన పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్రంలో ఎం ఆర్ పి ఎస్ జెండా పండగ నిర్వహించ నున్న నేపథ్యంలో ములుగు మండలం, మల్లంపల్లి, కన్నాయి గూడెం, తదితర మండలా ల వరకు ఇప్పటికే కమిటీలు పూర్తి చేశారు. గత నెల రోజుల నుండి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రాష్ట్ర నాయకులు, ములుగు జిల్లా ఇన్చార్జి లు, జిల్లా కమిటీ నాయకులు పర్యటిస్తూ ఎం ఆర్ పి ఎస్ ఆవశ్యకతను ప్రజలకు తెలియపరుస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణ లో భాగంగా కమిటీ నిర్మాణాలు పూర్తి స్థాయిలో చేపడుతున్నట్లు ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ తెలిపారు. శనివారం ములుగు పట్టణంలో నీ ప్రేమ్ నగర్, సఫాయి వాడలో పర్యటించారు.





# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన పూసల రాజేందర్

కాటారం, జులై 05, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన రాంచందర్ రావును ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసల రాజేందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయ లో పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# పొలంలో నాటు వేసిన మాజీ సర్పంచ్ ఉమా సుధీర్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, జులై 04,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామ మాజీ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి శనివారం తన వ్యవసాయ క్షేత్రంలో నాటు వేసి కూలీలను ఉత్సాహ పరిచారు. కష్టపడే తత్వం ఉన్నటువంటి ప్రతి ఒక్కరు నిజ జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకో గలుగుతారని ఉమాసుధీర్ రెడ్డి అన్నారు.రైతు కష్టపడి పని చేస్తేనే మానవాళి మనుగడ సాగితుందన్నారు. రైతు లేకపోతే లోకమే లేదని రైతు అలిగితే ప్రపంచం పస్తులుండాలని తెలియజేశారు. కాబట్టి రైతును చులకన చేసి మాట్లాడవద్దని ఆమె హితవు పలికారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్నేహితునికి అండ రూ. 40 వేల ఆర్థిక సాయం అందజేత



చిట్యాల, జులై 5 మేజర్ న్యూస్: మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన సకినాల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మృతుని సోదరుడు రాకేష్‌ది స్నేహితులు కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్నేహితులు కలిసి సేకరించిన విరాళాల నగదు రూ.40 వేలను శనివారం మృతుని దశదిన కర్మ రోజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతల మహేందర్ రాపెల్లి రాజు, చింతల శివ, మురళి, నరేష్, శ్రీరామ్ , టేకు రవి, సతీష్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి.




**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలో నిరసన.**

**ఎస్.ఎఫ్ ఐ కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరెందర్.**

కురవి జూలై 5,మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ ఎఫ్.ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ అవరణలో నిరసన వ్యక్తం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ గత మూడు నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్లు విడుదల కాకపోవడం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు .గత ప్రభుత్వం లాగానే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.స్కాలర్షిప్లు రాకపోవడం వల్ల విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ని ముట్టడిస్తామని హెచ్చరించారు .కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కొరవి మండల నాయకులు వినయ్ ప్రమోద్ ఆకాష్ మనీషా మోక్షిత ప్రసన్న పాల్గొన్నారు.

## గ్రామ భద్రతకు కొత్త అడుగు... విలేజ్ పోలీస్ ఆఫీసర్లను నియమించిన మడికొండ పోలీసులు




కాజీపేట జూలై 05 మేజర్ న్యూస్ (సూర్య) గ్రామ భద్రత మరియు బలాన్ని ఇచ్చే దిశగా మడికొండ పోలీసులు కీలక కార్యక్రమాన్ని చేపట్టారు. కాజీపేట మండల పరిధిలోని కడిపికొండ గ్రామ శివాలయం వద్ద విలేజ్ పోలీస్ ఆఫీసర్ (విపిఓ) ప్రోగ్రామ్ ను మడికొండ సీఐ కిషన్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి విలేజ్ పోలీస్ ఆఫీసర్లకు మార్గ నిర్దేశం చేశారు. మడికొండ ఎస్సై రాజ్ కుమార్ సమన్వయంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నియమించిన విలేజ్ పోలీసు ఆఫీసర్లు స్థానిక గ్రామాల్లో శాంతిభద్రతాలు, పర్యవేక్షణ, సమాచార సేకరణ, పోలీసులకు ప్రజలకు మధ్య వారధిల పనిచేస్తారని. గ్రామస్థాయిలో నేరాల నివారణ అవగాహన కల్పనకు వీరి పాత్ర కీలకమని మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కడిపికొండ మడికొండ రాంపేట బట్టుపల్లి కొత్తపల్లి తరాలపల్లి కుమ్మరిగూడెం గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ గ్రామాల భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీస్ శాఖతో పని చేతులు కలిపి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని చుట్టుపక్క గ్రామాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉందని సీఐ కిషన్ అన్నారు.

సూర్య



# స్నేహితుని కూతురుకు అండగా ఎస్వీవి మిత్రబృందం...



కేసముద్రం,జూలై 6:కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్వీవి హైస్కూల్ నందు 1996- 97 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సీ పూర్తి చేసుకున్న మిత్రులందరు తమతో పాటు చదివి,అనారోగ్యం కారణంగా 2018లో అకాల మరణం చెందిన మండలంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన గాండ్ల అశోక్ కూతురు శివాని విద్యాభ్యాసానికి అండగా నిలిచారు. అంతకు ముందే అశోక్ భార్య సైతం మృతి చెందడంతో వారి కుమార్తె శివానిని చదివించే బాధ్యత పూర్తిగా మిత్రబృందం తీసుకున్నది. గత 6 సంవత్సరాలుగా ఆ అమ్మాయిని నర్సంపేట లోని వాళ్ళ అమ్మమ్మ ఇంటి నుండి ఒక ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నారు.ఈ విద్యా సంవత్సరం సైతం నర్సంపేట గీతాంజలి డి జి స్కూల్లో చేర్పించి, స్కూల్ ఫీజు, వ్యాన్ ఫీజు ,నోట్ బుక్స్,తదితర వస్తువులకు సుమారు 40వేల రూపాయలు చెల్లించారు.ఈ కార్యక్రమంలో అశోక్ మిత్రులు ఓమ సంతోష్, జలగం అనిల్,వారి గురువు రాగి సోమ నర్సయ్య చారి పాల్గొన్నారుల

# కలకోటి రాజేందర్ మరణం చాలా బాధాకరం



**- ఆర్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాద్గే**

**- రాజేందర్ మృతికి ప్రజాసంఘాల నాయకుల సంతాపం**

కమలాపూర్ జులై 05 మేజర్ న్యూస్ సూర్య :- ప్రముఖ న్యాయవాది,అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ సోదరుడు కలకోటి రాజేందర్ శుక్రవారం అనారోగ్యంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ అకాల మరణం చెందగా ప్రజా సంఘాల నాయకులు కలకోటి మహేందర్ తో పాటు,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా రజక రిజర్వేషన్ పోరాట సమితి (ఆర్ఆర్పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాద్గే శనివారం కమలాపూర్ కు వచ్చి రాజేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం చాపర్తి కుమార్ గాద్గే మాట్లాడుతూ మంచికి మారుపేరుగా నిలిచిన కలకోటి రాజేందర్ మరణించడం చాలా బాధాకరమని,ఆయన కుటుంబానికి ప్రజాసంఘాల నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, కళాకారులు వెన్నెల శ్రీనాథ్,గోల్కొండ బుచ్చన్న, దిక్కార కవి సత్య కలకోటి,నాయకులు నేరెళ్ల బస్వరెడ్డి,గడ్డం స్వామి,సందెల రవీందర్,చుంచు విజయేందర్ మోరే ఐలయ్య,మాదాసి శ్రీనివాస్, మాదాసి సుదర్శన్, గిన్నారపు మైబు,గిన్నారపు ప్రసంగి,మాదాసి సుధాకర్,కొలిపాక సురేష్, మాదాసి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**ఎస్.ఎఫ్.ఐ డోర్నకల్ మండల శాఖ**




డోర్నకల్ జూలై05: మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డోర్నకల్ మండల కార్యదర్శి కొడవండ్ల ఉదయ్ డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ డోర్నకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల క్రాస్ రోడ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత మూడు నాలుగు సంవత్సరాలుగా స్కాలర్ షిప్ లు విడుదల కాకపోవడం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గత ప్రభుత్వం లాగానే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.. స్కాలర్షిప్స్ రాకపోవడం వల్ల విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డోర్నకల్ మండల నాయకులు మహేష్ వినోద్ ప్రవీణ్ ప్రకాష్ యాకన్న వీరన్న పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి...




**గందసిరి జ్యోతి బసు**

మహబూబాబాద్ జులై 05మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బస్సు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ ఐ మహబూబాబాద్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద సెంటర్ లో విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ గత మూడు,నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్ లు విడుదల కాకపోవడం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. గత ప్రభుత్వం లాగే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. స్కాలర్షిప్ లు రాకపోవడం వల్ల విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త, పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్,పట్టణ నాయకులు వంశీ, మహేష్ ,సందీప్, అఖిల ,మహేశ్వరి ,వినోద్ ,అనిల్ ,గణేష్ ,నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండలంలో ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థుల ప్రభంజనం..

**ట్రిపుల్ ఐటి కి ఎంపికైన 16 మంది విద్యార్థులు...**

**విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించిన ఎంఈఓ కాలేరు యాదగిరి..**



కేసముద్రం,జూలై 5 : కేసముద్రం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 16 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటి లో సీట్లు సాధించి నట్లు కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి తెలిపారు. ఐఐఐటి సీట్లు సాధించిన విద్యార్థులకు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు ఎంఈఓ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత నాణ్యమైన విద్యా బోధన లభిస్తుందనడానికి మా విద్యార్థులకు లభించిన ట్రిపుల్ సీట్లే నిదర్శనంగా చెప్పవచ్చని అన్నారు. ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించిన వారిలో పాఠశాలల వారీగా విద్యార్థుల వివరాలలోకి వెళితే..1) కల్వల మోడల్ స్కూల్ కు చెందిన 5 మంది విద్యార్థులు కొణతం మనస్విని, స్వాతి, ధరణి, మహేష్, సాత్విక్.2) గిరిజన బాలికల పాఠశాల కేసముద్రం స్టేషన్ కు చెందిన 4 విద్యార్థులు ఇ.పావని,డి.ఎస్.బిందుశ్రీ, మనీషా, బి.వసిష్ట. 3) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలకు చెందిన 3 విద్యార్థులు కదారి తేజస్విని, యాసారపు వెన్నెల,గూబ శివాని.4) జిల్లా పరిషత్ పెనుగొండ పాఠశాలకు చెందిన 2 విద్యార్థులు సి.హెచ్. స్నేహ, ఎస్.కె. చాంద్ సలాం.5) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ కు చెందిన 1 విద్యార్థి రాపోలు సంతు.6) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ కు చెందిన 1 విద్యార్థి గుండెల యశ్వంత్ ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తెలిపారు.

## 31 వ వసంతంలోనికి ఎమ్మార్పీఎస్ ముస్తాబవుతున్న ఎమ్మార్పీఎస్ జండా గద్దెలు కటాక్ష పూర్ లో జండా గద్దె నిర్మాణ కార్యక్రమాలు మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు నద్దునూరి రఘు ,కలకోటి రాజేష్




ఆత్మకూరు జూలై 05, మేజర్ న్యూస్ (సూర్య):శనివారం ఆత్మకూరు మండలంలోని కటాక్ష పూర్ హౌస్ బుజుర్గు గ్రామాలలో జులై 7 ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ , జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న కుమార్ మాదిగ, కో- ఇన్చార్జి చిప్పలపల్లి సోమశేఖర మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ల ఆదేశాల మేరకు కటాక్షపూర్ లో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ వైస్ ప్రెసిడెంట్ కలకోట్ల రాజేష్ మాదిగ మరియు నూతనంగా నియమించిన ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు రాజు మాదిగ సమక్షంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మామిడి కుమార్ ,జన్ను కుమార్, ఉప్పరపల్లి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం.

### -నానో యూరియా,నానో డీఏపీని వినియోగించి పంటలను సాగు చేయండి.

### -బయ్యారం వ్యవసాయ అధికారి రాంజీ.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 5.రైతులు ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేసి లాభాలు పొందాలని,అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోకుండా వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనల మేరకు తమ పంటలు సాగు చేసుకోవాలని బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో ఏజెన్సీ గ్రామాలైన రామచంద్రాపురం,సొంబా తండా, మిర్యాలపెంటలలోని సన ట్రేడర్స్,వాసవి ఫర్టిలైజర్,పేర్టిసైడ్స్,సత్య ఎంటర్ప్రైజెస్,షాపులలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఎరువులు,విత్తనాల షాపులలో పలు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.రైతులకు ఎక్కువ సాగు భూమి ఉన్నవారికి ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచాలని విచ్చలవిడిగా పురుగుమందులు,ఎరువులు వాడకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు తేజస్వి,తదితరులు పాల్గొన్నారు.

# రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..






## శాసన సభ్యులు డా.భూక్య మురళి నాయక్

మహబూబాబాద్.జూలై.05 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి గ్రామంలో జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్, ఉద్యాన పంటల అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక శాసన సభ్యులు డా. భూక్య మురళి నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.మహబూబాబాద్ జిల్లాలో 8000 ఎకరాల పైగా పామాయిల్ సాగు అవుతుంది, 1350 ఎకరాలలో పామాయిల్ గెలలు దిగుబడి మొదలై ప్రతి రైతు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారు. ఈ సంవత్సరానికి గాను 4500 ఎకరాల లక్ష్యంతో ఇప్పటి వరకు 663 ఎకరాలలో మొక్కలు నాటడానికి రైతులు అనుమతి పొందారన్నారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జి.మరియన్న మాట్లాడుతూ ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలన్నారు. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు బానోత్ హరి, సి. హెచ్. సంపత్ రెడ్డి, బానోత్ సూర్యం, బానోత్ రాములు, బానోత్ వెంకన్న, భూక్య బాలకిషన్, బానోత్ పద్మ, భూక్య పద్మ, భూక్యా శివలాల్, భూక్యా శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి రెడ్డి, ఉద్యాన అధికారి ఎ. జె. శాంతి ప్రియదర్శిని, తహసీల్దార్ రాజేశ్వర్ రావు, యం. పి. డి. ఓ. రఘుపతి రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలాజీ, షాహీన్, టి. జి. ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# రుద్ర సేవా సమితి ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు.




బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, జులై 5.బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్ధనపురం గ్రామానికి చెందిన రుద్ర సేవా సమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు బయ్యారం మండలంలో నిర్వహిస్తున్నారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతు చిట్టాజు స్రవంతి(షబానా) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు,వారి కుటుంబానికి రుద్ర సేవా సమితి,రుద్ర ఫ్రెండ్స్ యూత్ తరుపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కేజీల బియ్యం ఆ కుంటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్ర సేవా సమితి ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, జులై 5.య్యారం మండలం ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్ధనపురం గ్రామానికి చెందిన రుద్ర సేవా సమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు బయ్యారం మండలంలో నిర్వహిస్తున్నారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతు చిట్టాజు స్రవంతి(షబానా) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు,వారి కుటుంబానికి రుద్ర సేవా సమితి,రుద్ర ఫ్రెండ్స్ యూత్ తరుపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కేజీల బియ్యం ఆ కుంటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మండలంలో ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థుల ప్రభంజనం..

## ట్రిపుల్ ఐటి కి ఎంపికైన 16 మంది విద్యార్థులు...

## విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించిన ఎంఈఓ కాలేరు యాదగిరి..







కేసముద్రం,జూలై 5 : కేసముద్రం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 16 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటి లో సీట్లు సాధించి నట్లు కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి తెలిపారు. ఐఐఐటి సీట్లు సాధించిన విద్యార్థులకు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యాయులకు ఎంఈఓ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత నాణ్యమైన విద్యా బోధన లభిస్తుందనడానికి మా విద్యార్థులకు లభించిన ట్రిపుల్ సీట్లే నిదర్శనంగా చెప్పవచ్చని అన్నారు. ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించిన వారిలో పాఠశాలల వారీగా విద్యార్థుల వివరాలలోకి వెళితే..1) కల్వల మోడల్ స్కూల్ కు చెందిన 5 మంది విద్యార్థులు కొణతం మనస్విని, స్వాతి, ధరణి, మహేష్, సాత్విక్.2) గిరిజన బాలికల పాఠశాల కేసముద్రం స్టేషన్ కు చెందిన 4 విద్యార్థులు ఇ.పావని,డి.ఎస్.బిందుశ్రీ, మనీషా, బి.వసిష్ట. 3) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలకు చెందిన 3 విద్యార్థులు కడారి తేజస్విని, యాసారపు వెన్నెల,గూబ శివాణి.4) జిల్లా పరిషత్ పెనుగొండ పాఠశాలకు చెందిన 2 విద్యార్థులు సి.హెచ్. స్నేహ, ఎస్.కె. చాంద్ సలాం.5) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ కు చెందిన 1 విద్యార్థి రాపోలు సంతు.6) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ కు చెందిన 1 విద్యార్థి గుండెల యశ్వంత్ ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తెలిపారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని కలిసిన యాప సీతయ్య,తుమ్మల శ్రీనివాస్ రావు.



బయ్యారం మేజర్ న్యూస్ సూర్య.జులై 5.బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రారావును రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ యాప సీతయ్య, బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు శనివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రామచంద్రరావుకు పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతు పార్టీ కోసం పనిచేసిన రామచందర్ రావు సేవలను పార్టీ గుర్తించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ని చేయడం సంతోషకరమైన విషయమన్నారు.రామచంద్రరావు నియామకంతో పార్టీ కార్యకర్తల్లో మరింత ఉత్తేజం కలిగిందన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్రంలో అధికారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని యాప సీతయ్య,తుమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..



కేసముద్రం,జూలై 5: ఈనెల 9న,తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని పూలే సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సిఐటియు ,తెలంగాణ రైతు సంఘం , ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం,ఏ ఐ సి టి యు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని, కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల తొమ్మిదిన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కావటి నరసయ్య, గొడిషాల వెంకన్న, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు నీరుటి జలంధర్, ఏ సి టి యు జిల్లా కార్యదర్శి మ్రిపల్లి మొగిలి, సోమారపు ఎల్లయ్య, జాటోత్ మంగీలాల్, ధరావత్ శ్రీను,యాకయ్య, జాటోతు బిచ్చ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ డిపోను ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి గంగాజమున





శాయంపేట, జులై 5, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని భాస్కర ఫర్టిలైజర్స్ డిపోను స్థానిక ఎస్సై పరమేష్ తో కలిసి వ్యవసాయ అధికారి గంగా జమున ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఎటు వంటి బిల్లులు లేకుండా విక్రయిస్తున్న ఎరువులను గుర్తించారు. ఈ సందర్భంగా నిర్వహించిన తనిఖీల్లో ఇస్కో కంపెనీకి సంబంధించిన అర లీటర్ కెపాసిటీ గల నానో డిఏపి 60 బాటిల్లు, అర లీటర్ కెపాసిటీ గల నానో యూరియా ఐదు బాటిల్లను ఇన్వైస్ లేకుండా నిల్వ చేయడం గమనించి వాటిని సీజ్ చేసామని ఏవో గంగా జమున తెలిపారు. ఎరువులకు సంబంధించి ఎరువుల నియంత్రణ చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో విక్రయించిన నానో యూరియాకు ఎటువంటి రసీదులు రైతులకు ఇవ్వకుండానే విక్రయించినట్లు గుర్తించామని, అదేవిధంగా స్టాక్ వివరాలను రిజిస్టర్లు నమోదు చేయలేదని, ధరల పట్టికను కూడా ఎరువుల షాపులో ప్రదర్శించడం లేదని ఈ తనిఖీల్లో గమనించామని అన్నారు. అనేక పర్యాయాలు హెచ్చరించినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల తుది నిర్ణయంగా స్టాకులు సీజ్ చేశామని దీనికి సంబంధించి ఫైల్ చేసి అదనపు కలెక్టర్ కోర్టులో సమర్పిస్తామని వ్యవసాయ అధికారి గంగా జమున తెలియజేశారు. ఈ తనిఖీల్లో స్థానిక ఎస్సై పరమేష్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారుల మండల యూత్ అధ్యక్షునిగా నాగరాజు



శాయంపేట, జులై 5, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( టి యు ఎఫ్ ) శాయంపేట మండల యూత్ అధ్యక్షునిగా ముంజల నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడిచెట్టి గణేష్, శాయంపేట మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్,టి యు ఎఫ్ హనుమకొండ యూత్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల శివ లు సంయుక్తంగా కలిసి ఎన్నుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ తన ఎన్నికల సహకరించినటువంటి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రాజనీకాంత్ మరియు రాష్ట్ర,జిల్లా, మండల కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అనుమకొండ జిల్లా అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఉద్యమకారులకు ఇంటి స్థలం, పెన్షన్ ఇస్తామని ప్రకటించారని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం న్నర కాలం గడుస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ఇంతవరకు హామీని నెరవేర్చలేదని, ప్రజా పాలన పేరు చెప్పుకొని పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల హామీలను నెరవేర్చే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన మండల యూత్ అధ్యక్షున్ని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టి యు ఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గిద్దమారి సురేష్, శాయంపేట టౌన్ అధ్యక్షులు రంగు మహేందర్, యూత్ నాయకులు తట్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేయాలి



నెల్లికుదురుజులై5మేజర్ న్యూస్(సూర్య) ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా మాదిగల వరకే పరిమితం కాకుండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, కోళ్ళ శివ మాదిగ అన్నారు. మండలకేంద్రంలోని గెస్ట్ హౌస్ లోశనివారం మండల అధ్యక్షులు తుళ్ళ వెంకన్న మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికిముఖ్య అతిదులు గా ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మహేష్ పాల్గొని మాట్లాడుతూ ఈ సమాజంలో పీడింపబడుతున్న ప్రతివర్గం పక్షాన నిలబడి తన పోరాటాలను నిర్వహించిందని, పాలకులు విస్మరించిన, ప్రతిపక్షాలు, పార్టీలు పట్టించుకోని సమస్యలను ప్రజల పక్షాన ఎజెండాగా చేసుకుని పాలకుల మెడలు వంచి అనేక సంక్షేమ పథకాలను ఫలితాల రూపంలో సమాజానికి అందించిందని అన్నారు. ఆరోగ్య శ్రీ అయిన, వికలాంగుల పెన్షనైన, వృద్ధుల వితంతువుల పెన్షనైన, ఆకలి కేకల పోరాటం అంబేద్కర్ఉన్నప్పటి నుండి నేటి వరకు మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కోసం పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్మిస్తుందని అన్నారు.30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని, దాని ద్వారా మాదిగలకు 9% రిజర్వేషన్లు దక్కాయి.ఈ దేశంలో 100% సక్సెస్ రేట్ ఉన్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ నేనని సార్థ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.జులై 7 ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఒక పండుగ వాతావరణంలో ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించాలని, ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి తోడ్పాటు అందించిన అన్ని కులాల, వర్గాల ప్రజల్ని పిలిచి సన్మానించి కృతజ్ఞత చాటాలని ఎమ్మార్పీఎస్ శ్రేణులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బుక్యపురం మహేష్, పోలేపాక ఎల్లయ్య ఎమ్మెస్పీ అధ్యక్షులు, హరీష్,మంద రమేష్, పిడపాక రవి,కదారిఐలన్న,అశోక్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం







## సీఎం సహాయనిధి ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు - ఎమ్మెల్యే గండ్ర

శాయంపేట, జూలై 5, మేజర్ న్యూస్ సూర్య : సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు చూస్తున్నామని, అన్ని వర్గాల ప్రజలకు అండగా వారి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని సహాయ సహకారాలు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సీఎంఆర్ ఎఫ్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సీఎం సహాయనిధి ఆపద్బాంధవుడిలా ఆదుకుంటుందని తెలియజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 23 మంది సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ " 6,84,500 విలువైన చెక్కులను రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేశారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలియజేశారు. సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని, మానవతా దృక్పథంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని దయచేసి అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రిలో కరిగిడైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, బాసని మార్కండేయ, మారేపల్లి వరదరాజు, వడ్డేపల్లి శ్రీనివాస్, పసునూటి రమేష్, నాగరాజు, బాసని వెంకటపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ జగదీష్ కు మెడిసిన్ ఎక్స్ లెన్స్ స్టేట్ బెస్ట్ డాక్టర్ అవార్డు...



మహబూబాబాద్ జులై 05 మేజర్ న్యూస్ (సూర్య)హైదరాబాద్ రాజ్ భవన్ ప్రాంగణంలోని సంస్కృతి భవన్ లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన మెడిసిన్ ఎక్స్ లెన్స్ స్టేట్ బెస్ట్ డాక్టర్ అవార్డును మహబూబాబాద్ జి జి హెచ్ సీ ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ జగదీశ్వర్ హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పీవీ ప్రసాద్, రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ యుగంధర్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిబుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక



భీమదేవరపల్లి, జూలై 05(మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో పదవ తరగతి పూర్తిచేసిన దొండ అక్షయ బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికైంది. ముల్కనూర్ గ్రామానికి చెందిన దొండ అక్షయ పదవ తరగతిలో అత్యధికంగా 556 మార్కులు సాధించి మహబూబ్ నగర్ క్యాంపస్ లో సీటు సాధించింది. మండలంలో టాపర్ గా నిలిచిన అక్షయ, ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల ఎంఈఓ సునీత రాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రెహమాన్, ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేశారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి సెలెక్ట్ అయిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు





పెద్దవంగర, జులై 5, (సూర్య న్యూస్)పెద్దవంగర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాసర ట్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయ్యారు. మండలంలోని పెద్దవంగర పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు, చిట్యాల పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు, ఔతాపురం పాఠశాల నుండి బొమ్మరబోయిన స్పందన, తేలుకుంట్ల శివతేజ,, బొమ్మకల్లు పాఠశాల నుండి ఒక విద్యార్థి మొత్తం మండలంలోని 13 మంది విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించడం జరిగిందని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి





### - మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 60 మంది నిరుద్యోగ యువతీ యువకుల నుండి దరఖాస్తులు స్వీకరించిన ఎంపీడీవో గుండె బాబు

కమలాపూర్ జులై 05 మేజర్ న్యూస్ సూర్య :- దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ తో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన 60 మంది నిరుద్యోగ యువతీ యువకుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగోలేక చదువు మధ్యలో మానేసిన వారు, చదువు పూర్తి చేసుకుని ఖాళీగా ఉంటున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేర్ హౌస్ అసోసియేట్ కోర్సులతోపాటు స్పోకెన్ ఇంగ్లీష్, పర్సనాలిటీ డెవలప్మెంట్ లో శిక్షణ ఇచ్చి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఈ శిక్షణ కాలంలో ఉచిత వసతి భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 3000 స్కాలర్షిప్ తో పాటు ఇన్సూరెన్స్ అవకాశాలు కల్పిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి శిక్షణ అనంతరం శిక్షణ ధృవీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. సమయం లేక దరఖాస్తు చేసుకోలేనివారు సోమవారం రోజు నేరుగా వరంగల్ లోని పోచం మైదాన్ శిక్షణ కేంద్రానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం ప్రాజెక్టు మేనేజర్ రమేష్ 99559915182 ను చరవాణి ద్వారా సంప్రదించాలని సూచించారు.

## ఓటరు జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర కీలకం

### పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి
### - దేవరుప్పుల తహశీల్దార్ ఆడెపు అండాలు



దేవరుప్పుల జూలై 05 మేజర్ న్యూస్ (సూర్య):ఎలాంటి తప్పులు లేకుండా ఉండే విధంగా ఓటర్ల జాబితాను సవరించాలని బూత్ లెవెల్ అధికారులకు స్థానిక తహశీల్దార్ ఆడెపు అండాలు సూచించారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితాను ముందు ఉంచుకొని వాటిని క్షుణంగా పరిశీలించి ఏదైనా తప్పులు ఉంటే సవరించాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని పేర్కొన్నారు. బిఎల్ఓలు తమ పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి జాబితాలో తప్పులు లేకుండా సరిదిద్దాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో తప్పు ఒప్పులు ఉన్న మార్పులు చేర్పులు ఉన్న, మరణించిన వారి పేర్లను తొలగించాల్సి ఉన్న వాటిని సరిచూసుకొని ఓటరు జాబితాను సవరించుకోవాలని తెలిపారు. ఫామ్-6, ఫామ్-6ఏ, ఫామ్-6బి, ఫామ్-7, ఫామ్-8 లపై శిక్షణ, సరళమైన ఓటరు జాబితా అందుబాటులో ఉంటే ఎన్నికల సమయంలో ఇబ్బందులు ఉండవని సూచించారు. ఓటరు జాబితా సరి చేసుకోవడంలో బిఎల్వోలు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ కృపాకర్ రెడ్డి అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ ఆర్. క్రాంతి కుమార్ జి. ప్రణయ్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు బి.ఎల్.వో సూపర్వైజర్లు బి.ఎల్.వో లు ఏఎస్ఓ మనోజ్ కుమార్ మండల సర్వేయర్ అరుణ జ్యోతి జూనియర్ అసిస్టెంట్లు వెంకటేష్ నరేందర్ రికార్డ్ అసిస్టెంట్లు మహేందర్ మంజుల రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 13వరకు యుగంధర్ సంతాప సభలు.



ఇడంపాక శ్రీశైలం,
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు.

కొత్తగూడ, జూలై 05 (మేజర్ న్యూస్ (సూర్య ) మండలంలోని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ కృష్ణ స్మారక భవనంలో అమరుడు కామ్రేడ్ యుగంధర్ చిత్రపటానికి నివాళులర్పిస్తూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ నాయకులు, అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరి యుగంధర్ తన చిన్న వయసు నుంచే విప్లవ కమ్యూనిస్టు పార్టీలకు ఆకర్షితుడై పిడిత ప్రజల విముక్తి కోసం అనేక ప్రజా ఉద్యమంలో పాల్గొని ముఖ్యంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో క్రియాశీలకమైన పాత్రను పోషించి తీవ్రమైన నిర్బంధాన్ని జైలు జీవితాన్ని అనుభవించి తాను చివరి శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం కొనసాగుతున్న గోదావరి ప్రతిఘటన పోరాటంలో పనిచేస్తూ గురువారం రోజున బ్రెయిన్ స్ట్రోక్ తో అమరత్వం చెందడం జరిగింది. కామ్రేడ్ యుగంధర్ అమరత్వం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతు కూలీ సంఘం కొత్తగూడ ప్రాంత ఉద్యమానికి తీరని లోటు కామ్రేడ్ యుగంధర్ అమరత్వం పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూర్ డివిజన్ కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తుంది. కామ్రేడ్ యుగంధర్ సంతాప సూచికంగా 6 నుండి 13 వరకు వారం రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పసునూరి రాజమల్లు, భూర్క బుచ్చి రాములు,తాళ్ల పెల్లి ప్రభాకర్, జక్కుల సమ్మయ్య, ఐలబోయిన నరేష్, తోలెం నిర్మల పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి...డాక్టర్ బి రవి రాథోడ్.





మహబూబాబాద్, జూలై.05మేజర్ న్యూస్ (సూర్య)ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(సబ్ సెంటర్లు)ల ఆరోగ్య కార్యకర్తల తో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.రవి రాథోడ్ అన్ని సబ్ సెంటర్లో ఉన్న రిజిస్టర్ లను తనిఖీ చేస్తూ, ముఖ్యంగా జన ఆరోగ్య సమితి రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఫార్మసీ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, ల్యాబ్ వివరాలు, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ శానిటేషన్ కమిటీ, రిజిస్టర్ లను తనిఖీ చేశారు.అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలాగా కృషి చేయాలని అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు గ్రామీణ ప్రజలకు ప్రాథమికంగా అవసరమైన అన్ని వైద్య సేవలను సమర్ధవంతంగా అందిస్తున్నాయని, ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అనేది ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించే కేంద్రంగా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలను ముందుగానే గుర్తించి, త్వరితగతిన స్పందించడమే మన లక్ష్యమని అందుకే ఓ పి రిజిస్టర్ నుండి ల్యాబ్ పరీక్షల వరకు ప్రతి అంశంలో పారదర్శకత ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. మానవ వనరుల వినియోగం, స్టాక్ నిర్వహణ, సేవల నాణ్యతను మెరుగుపరచడానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఔషధాలు,ల్యాబ్ పరీక్షలు సులభంగా లభిస్తున్నాయని ఆరోగ్య అవగాహన పెరుగుతుందని, రెఫరల్ వ్యవస్థ మరింత పటిష్టంగా మారుతుందని, ప్రజల ఆరోగ్యానికి బలమైన పునాదులు వేయడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల లక్ష్యమని జిల్లా వైద్యాధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి. రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఎం నీలోహన, ఏవో వసంత, డీడియం సోమిత్, రాజ్ కుమార్, క్వాలిటీ మేనేజర్ సురేష్, అరుణ్, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న వంగర ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు



భీమదేవరపల్లి, జూలై 05(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు డా. రూబీన ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 2025 మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు వరించింది. వైద్యరంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను రాష్ట్రస్థాయిలో గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. శనివారం హైదరాబాదులోని రాజ్ భవన్ లో మెడికల్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కలెక్టర్ హరిచందన చేతుల మీదుగా డా. రూబీన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని డా. రుబీన అన్నారు.

# ఈనెల 8న కేసముద్రంకు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాక





### కేసముద్రం పట్టణాన్ని రెండవ అతిపెద్ద పట్టణంగా తీర్చిదిద్దడానికి సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కృషి

### రూ.300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### బహిరంగ సభను విజయవంతం చేయాలి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

### బహిరంగ సభ ఏర్పాట్లను,హెలిప్యాడ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే.

కేసముద్రం, జూలై 5 :ఈ నెల 08వ తేదీన కేసముద్రం మున్సిపల్ కేంద్రం తోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర్ రావు,ధనసరి సీతక్క,కొండ సురేఖ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరవుతున్నారని, ఈ సందర్భంగా నిర్వహించ నున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం సలహాదారులు, ఇతర రాష్ట్ర మంత్రులు రాక సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో నిర్వహించ నున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను, హెలీ ప్యాడ్ ను ఎమ్మెల్యే మురళి నాయక్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి శనివారం పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. కేసముద్రం పట్టణాన్ని రెండవ అతిపెద్ద పట్టణంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. భీమ్ నరేందర్ రెడ్డి కృషితో 133/11, రెండు 33/11 దేవి విద్యుత్ సబ్ స్టేషన్లు, 50 పడకల ఆసుపత్రి, పట్టణంలో రెండు రోడ్ల విస్తరణ, ఆదర్శనగర్ ఎర్రగడ్డ కాలనీ బ్రహ్మంగారి తండా కాలనీ బీటి రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.300 కోట్ల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా రావచ్చని, అందరూ అలర్ట్ గా ఉండాలని, మానుకోట నియోజకవర్గంలో 90 శాతానికి పైగా ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందే విధంగా సన్నద్ధం కావాలని ఎమ్మెల్యే మురళి నాయక్ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మాజీ జడ్పిటిసి కదిరే సురేందర్, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్,మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య, మార్కెట్ డైరెక్టర్స్ చిదురాల వసంత రావు,ఎండీ ఆయూబ్ ఖాన్,నాయకులు ఓలం కృష్ణమూర్తి,ఓలం మురళి,పోలేపాక నాగరాజు,మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, మండల తహసీల్దార్ వివేక్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,గ్రామ కమిటీ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

భీమదేవరపల్లి, జూలై 05(మేజర్ న్యూస్ సూర్య):ఎమ్మార్పీఎస్ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కందుకూరి సోమన్న అన్నారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగర గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని మండల నాయకులు మాట్ల వెంకటస్వామి, రేణికుంట్ల బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడిగా గిన్నారపు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా గజ్జల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా మాట్ల శ్రీనివాస్, కార్యదర్శిగా గజ్జల తిరుపతి ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు



## ఇటీవలె రోడ్డుప్రమాదానికి గురైన వ్యక్తి మృతి



నెల్లికుదురు జూలై 5 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందిన అంబటిఉమేష్(39) చికిత్స పొందుతూ శనివారంమృతి చెందినట్లుఎస్సై రమేష్ బాబు తెలిపారు.ఎస్సైతెలిపిన వివరాల ప్రకారం తొర్రూర్ లో డిటిహెచ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడని,పని పూర్తయిన అనంతరంటూ వీలర్ పైమునిగలవీడు సబ్స్టేషన్ వరకు వచ్చేసమయంలోఎదురుగా కారుఅతివేగంగావచ్చి ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలై గాంధీఆస్పత్రిలో చికిత్స పొందుతూమృతి చెందాడని తెలిపారు. మృతుని తమ్ముడుఅంబటి మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బూత్ లెవెల్ అధికారులకు సూపర్ వైజర్స్ కు శిక్షణ





### ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్,ఓటరు నమోదు అధికారి బి రోహిత్ సింగ్

పాలకుర్తి జూలై 05 మేజర్ న్యూస్ (సూర్య)ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మరియు స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ తెలంగాణ ఆదేశానుసారం బూత్ లెవెల్ అధికారులకు మరియు బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు శిక్షణ కార్యక్రమం పాలకుర్తి ఎంపీడీఓ కార్యాలయం లో జరిగింది.దీనిలో భాగంగా బూత్ లెవెల్ అధికారి తన విధులు ఎలా వర్తించాలి, ఓటర్లకు అవగాహన ఎలా కల్పించాలని ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్,ఓటరు నమోదు అధికారి బి రోహిత్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గం లో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ, ఇవ్వడం జరిగిందని దీనికి ప్రతి బి.ఎల్.ఓ తమ విధిని సక్రమంగా నిర్వహించాలని, ఓటర్లకు అవగాన కల్పించాలని ఓటర్లకు అందుబాటులో ఉండాలని వివరంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వర చారీ, ఆర్ ఐ రాకేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# దోపిడీ ఉన్నంత కాలం ఎర్రజెండా ఉంటుంది.

**మానుకోట... ఎర్రకోట గా మారాలి.**

**కేశవరావును అమిత్ షా అన్యాయంగా చంపారు.**

**అడవిని దోచుకోవడం కోసమే మావోయిస్టులను చంపేస్తున్నారు.**

**మావోయిస్టు, సిపిఎం, సీపీఐ(ఎంఎల్)అంటే మన వాళ్ళే.**

**సీపీఐ పెద్దన్న పాత్ర పోశిస్తుంది.**

**కమ్యూనిస్ట్ లంతా ఒక్క గూటికి చేరడానికి సిద్ధం.**

**ఎర్రకోటపై ఎర్రజెండా ఎగురావేస్తాం.**

**సిపిఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు.**







కురవి జూలై 5,మేజర్ న్యూస్ (సూర్య):కమ్యూనిస్ట్ పార్టీ పుట్టింది మనిషి కోసంమనుషులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని సిపిఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం కురవిలో సీపీఐ జిల్లా మహా బహిరంగ సభ జరిగింది. ముందుగా వేలాది ఎర్రసైన్యం దండుగా కదంతొక్కారు. గ్రామ పంచాయతీ నుండి అంబేద్కర్ సెంటర్ నుండి బహిరంగ సభ వరకు కళాకారులతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బహిరంగ సభకు జిల్లా కార్యదర్శి విజయ్ శారధి అధ్యక్షతన నిర్వహించిన సభకు ముఖ్యఅతిధిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.., కమ్యూనిస్టు పార్టీ పుట్టింది మనిషి కోసం. దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందన్నారు. దేశంలో గాని ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండా ఉంది. అవకాశం కోసం పార్టీలు మారుతున్నారు. అంటరానితనంకు వ్యతిరేకంగా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దున్నేవారికి భూమి కావాలి పేదవారికి హక్కులు కల్పించాలి. అనే నినాదంతో పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. భూస్వాములు ఒక్కరు కూడా కమ్యూనిస్టు పార్టీలో ఉండరన్నారు. గౌతమ బుద్ధుడు, అంబేద్కర్, మార్క్స్, ఏసుక్రీస్తులు కూడా కమ్యూనిస్టులేనని, తల్లి గర్భంలో నుండి పుట్టారు కదా పేదవారు ఎందుకయ్యారు అనే ప్రశ్న సమాధానం కోసం గొప్పవాళ్లయ్యారన్నారు. రామ్ నారాయణ రెడ్డి, ఎల్లారెడ్డి, చంద్రారెడ్డి లు సమాజాన్ని మార్చడం కోసం కమ్యూనిస్టులు అయ్యారన్నారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీని చంపాలని భూస్వాములు చూస్తున్నారన్నారు. కమ్యూనిస్ట్ లను పురిటిలోనే చంపాలని చూసిన కంసుని లాంటి బూర్జువాలు, పెత్తందార్లు, కార్పోరేట్ శక్తులు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారు. శ్రీ కృష్ణుని లాగా కమ్యూనిజం సజీవం.. శాశ్వతంగా ఉంటుందన్నారు. నంబాల కేశవరావును అమిత్ షా అన్యాయంగా చంపారు. అడవిని దోచుకోవడం కోసం మావోయిస్టులను చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతా కమ్యూనిస్టులు బ్రతకాలని కోరుకుంటున్నారు. అధికారం ఉన్న లేకున్నా కమ్యూనిస్టు లు ప్రజలకోసం పోరాడుతారు. బూచివ పార్టీలు వచ్చి కనుమరుగై పోతున్నాయని కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికైనా పేదల పక్షాన ఉంటుందన్నారు. ఈ భూమిపై మనుషులు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని, డిసెంబర్ 26న సిపిఐ పుట్టినరోజు ఖమ్మంలో జరుగుతుందన్నారు. బొట్టు బొట్టు కలిస్తే సముద్రం గా మారినట్లుగా కమ్యూనిస్టు పార్టీ లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. కమ్యూనిస్టు పార్టీ అంటే భరించలేని వారు భూస్వామి పార్టీలో ఉంటారు. తల్లి గర్భం నుంచి ఎలా పుట్టాము కమ్యూనిస్టు పార్టీ అలా పుట్టిందన్నారు. తెలుగుదేశం ప్రజారాజ్యం వంటి పార్టీలు వచ్చి కనుమరుగయ్యాయని కానీ కమ్యూనిస్టు పార్టీ ప్రపంచవ్యాప్తంగా ఉంటుందన్నారు. ఎర్రజెండా అంటే రక్త ఉడుకుతుందని, తప్పు చేస్తుంటే చూస్తూ ఊరుకోం.., పాలకులను ప్రశ్నిస్తూనే ఉంటాంమన్నారు. పదవులు మాకు ముఖ్యం కాదని, మమ్మల్ని, ప్రజల్ని కాదనుకొని బిఆర్ఎస్ ఫాంహౌస్ కు పోయింది.., ప్రజలకు నష్టం చేస్తే రేపు కాంగ్రెస్ గతైనా అంతే. మావోయిస్టు అంటే మనవాడే..,సిపిఎం మనవాడే, సిపిఐ(యంయల్) మనవాడే ఎర్రజెండా పట్టుకున్న ప్రతివాడు మనవాడేనని, సీపీఐ పెద్దన్న పాత్ర పోషిస్తుంది అన్నారు. అడాల్ఫ్ హిట్లర్ వల్లే కాదు.., అబ్ట్రాల్ అమిత్ షా నువ్వు కమ్యూనిజాన్ని లేకుండా చేయగలవా అని కూనంనేని ప్రశ్నించారు. సిపిఐ పెద్దన్న పాత్ర పోషిస్తుంది, 1951 వరకు మేము సాయుధపోరాటం చేసాం..., పరిస్థితులను బట్టి ఆయుధాలను జమ్మిచెట్టు మీద పెట్టాం..., తీసే అవసరం రాకూడదనే కోరుకుంటున్నామని, మావోయిస్టులు కూడా ఆ..దిశగా ఆలోచన చేయండి అని కోరుతున్నామన్నారు. వేరుగా ఉన్న ఎర్రజెండాలు అన్ని కలిసే రోజు రావాలి..,ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరాలని కోరారు. పొత్తులు ఎత్తుగడలు మాత్రమే.., ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకోకుంటే డిమాండ్ లను నెరవేర్చుకుంటే తెలంగాణాను దిగ్బందించడానికి వెనుకాడమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి సభకు స్వాగతం పలికారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, అజయ్ సారధి, తమ్మెర విశ్వేశ్వర రావు, కర్ణం రాజన్న, నెల్లూరు నాగేశ్వరావు, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, సాంబ లక్ష్మి, వెంకన్న, నవీన్, బాలకృష్ణ, తురక రమేష్, బుర్ర సమ్మయ్య, తండ సతీష్, జంపాల వెంకన్న, నవీన్, శ్రీనివాస్, శేఖర్, గంజి శేషాద్రి రెడ్డి, బైస స్వామి, బుడుమ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.